# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

బుధవారం - 5 - ఆగస్టు - 2026 : పేజీలు 8






## బ్రాహ్మణపల్లి హౌసింగ్ కాలనీని ఆకస్మికంగా తనిఖీ



- జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్
- ఆగిపోయిన గృహ నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం
- లబ్ధిదారుల పూర్తి వివరాలతో ప్రత్యేక ఫార్మాట్ సిద్ధం చేయాలని సూచన


మిగతా 7లో

## ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన

ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



**రాయదుర్గం ఆగస్టు 4 మనంన్యూస్ :** ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమతుల్యంగా అమలు చేస్తూ ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని 14వ వార్డు పరిధిలోనిభం భం స్వామి లే అవుట్ లో మంగళవారం నిర్వహించిన 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తోందన్నారు. ప్రభుత్వ పాలనకు అన్ని వర్గాల ప్రజలు అడుగడుగునా అండగా నిలుస్తూ, ఆశీర్వ దిస్తున్నారన్నారు. 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమంలో భాగంగా



మిగతా 2లో

- ఏఈ ఇన్చార్జిలుగా చక్రం తిప్పుతున్న ఎమినిటీస్
- అనతికాలంలోనే రూ.కోట్లకు పడగలెత్తారన్న ఆరోపణ
- ఆ నలుగురిపై తీవ్ర ఆరోపణలు
- నగరపాలక కార్యాలయ మెయింటినెన్స్ కూడా ఎమినిటీస్ చేతుల్లోకి..
- ఇక్కడి విధులకు ఈఈ ఇక రాంరాం.. త్వరలో ఎస్ఈ కూడా..

## ఇంజనీరింగ్ విభాగంలో.. ఏం జరుగుతుందో..





అనంతపురం నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగంలో ఏ రోజు.. ఏం జరుగుతుందో.. అంతు పట్టకుండా పోతుందట. మొన్నటి వరకు రూ.కోట్లాది రూపాయల 'సి' బిల్లులు, ఒక్కో పనికి రెండేసి మూడేసి బిల్లులు చేసుకున్నారనే నిందారోపణలు వీడకముందే సరికొత్తగా మరికొన్ని వివాదాలు తెరపైకి వస్తున్నాయి. ఇక్కడి కొందరు ఇంజనీరింగ్ అధికారులు పలువురు కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూరుస్తూనే.. తమ సొంత ఆస్తులు పెంచుకుంటున్నారట.

**అనంతపురం, ఆగస్టు 4 మనంన్యూస్ :**

### ఏసీబీకి అడ్డంగా దొరికిన పలువురిలో కనిపించని మార్పు ?

లంచం అడిగి ఇటీవల ఒక డీఈ అవినీతి నిరోధక శాఖ అధికారులకు అడ్డంగా దొరికిన ఈ విభాగంలో పరిస్థితి మాత్రం మారడం లేదట. తాజాగా కొన్ని పనులకు సంబంధించి ఒక పనికి నాలుగేసి బిల్లులు కూడా చేస్తున్నారని, డీఈ నరసింహ ఏసీబీ ట్రాప్ అయినా తర్వాత కూడా దాదాపు వందల బిల్లులు చేసుకున్నారని విశ్వసనీయ సమాచారం.

### ఇక్కడ పనిచేసే ఆ ఏమినిటీస్‌కు రూ.కోట్ల ఆస్తులు ఎలా ?

నగరపాలక సంస్థలో వర్కింగ్ అరేంజ్మెంట్ కింద పలువురు ఏమినిటిస్‌కు ఇన్చార్జి ఏఈలుగా అవకాశం కల్పించారు. అదే వారిలోని కొందరికి కల్పతరువుగా మారి రూ.కోట్లు సంపాదించుకునే అవకాశం కల్పించిందట. అందులోని ఓ నలుగురు ఎమినిటీస్ అధికారుల డీలింగ్ కాంట్రాక్టర్లతో ఎలా ఉందంటే ఒక పనికి బిల్లు చేస్తే 4 శాతం కమిషన్, లేదా అదే పనికే ప్రత్యేకంగా ఒక బిల్లు అదనంగా పెట్టుకోవడం లాంటివి చేస్తున్నారనే బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా చేసుకునే తప్పుడు బిల్లులకు కొన్ని సందర్భాల్లో డీఈకి తెలియకుండానే.. ఈఈ టేబుల్‌పైకి ఫైల్స్ పోతున్నాయని సమాచారం. ఆ ఫైల్స్ బాధ తట్టుకోలేక, ఓ కాంట్రాక్ట్ ఏజెన్సీని రద్దు పరచలేక ఏకంగా ఇక్కడి ఈఈ దీర్ఘ కాలిక సెలవులో వెళ్లిపోయాడని తెలుస్తుంది. కార్యాలయంలోని ఓ ఎమినిటీ

> 2లో..

## కొల్లాపురమ్మ జాతరలో మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్‌కు ఘన స్వాగతం



- గొందిపల్లి గ్రామంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ మంత్రి
- గ్రామస్తుల ఆహ్వానంతో జాతర వేడుకల్లో పాల్గొని ఆశీర్వాదాలు పొందిన ఉషశ్రీ చరణ్

**పెనుకొండ ఆగస్టు 4 మనం న్యూస్ :** భక్తి, సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించే గ్రామదేవత కొల్లాపురమ్మ జాతరలో మాజీ మంత్రి, పెనుకొండ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ పాల్గొన్నారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు గొందిపల్లి గ్రామానికి చేరుకున్న ఆమెకు నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గొందిపల్లి గ్రామంలోని కొల్లాపురమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉషశ్రీ చరణ్, గ్రామ ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలుకలగాలని ప్రార్థించారు. అనంతరం నాయకులు ఏర్పాటు చేసిన విందులో పాల్గొని గ్రామస్తులతో ఆప్యాయంగా మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పుప్పం సుధాకర్ రెడ్డి, పట్టణ కన్వీనర్ బోయనరసింహ, పెనుకొండనియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ సల్లా సూర్య ప్రకాశ్ రెడ్డి, దుద్దేబండ మాజీ సర్పంచ్ గౌతమి శ్రీకాంత్ రెడ్డి, సోమందేపల్లి జడ్పీటీసీ అశోక్, మాజీమండలకన్వీనర్నాగలూరుబాబు, గుట్టూరు ఎంపీటీసీ నిర్మల నారాయణస్వామి, గొందిపల్లి చంద్రశేఖర్ రెడ్డి, అంజన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, అభిషేక్ రెడ్డి, వీరనారాయణ రెడ్డి, అశ్వత్ నారాయణ రెడ్డిపాల్గొన్నారు



## గిరిజన విద్యార్థుల సమగ్ర వికాసానికి చారిత్రాత్మక ముందడుగు




- గిరిజన సంక్షేమ శాఖ-'ఆర్ట్ ఆఫ్ లివింగ్' మధ్య ఏడాది కాలానికి అవగాహన ఒప్పందం
- జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ సమక్షంలో ఒప్పంద పత్రాలపై సంతకాలు
- 1,150 మంది విద్యార్థులు, 100 మంది గురుకుల ఉపాధ్యాయులకు యోగా, ధ్యానం, వ్యక్తిత్వ వికాస శిక్షణ

**పుట్టపర్తి, ఆగస్టు 4 మనంన్యూస్ :** గిరిజన విద్యార్థుల విద్యా ప్రమాణాలు, మానసిక ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసాన్ని మరింత మెరుగు పరిచే లక్ష్యంతో శ్రీ సత్యసాయి జిల్లా పరిపాలన మరో కీలక అడుగు వేసింది. జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ శాఖ ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ఆర్ట్ ఆఫ్ లివింగ్ మధ్య మంగళవారం ఒక సంవత్సరం కాలపరిమితితో కూడిన అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని 1,150 మంది విద్యార్థులు100 మంది గురు కుల ఉపాధ్యాయు లకు ఏడాది పాటు యోగా, ధ్యానం, ప్రాణాయామం, వ్యక్తిత్వవికాసం, నాయకత్వనైపుణ్యాలు, మానసిక ఆరోగ్యపరిరక్షణ, ఏకాగ్రతపెంపు వంటిఅంశాలపై ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. విద్యార్థులు చదువులో మరింత రాణించడంతో పాటు మానసిక ఒత్తిడిని అధిగ మించి ఆత్మ విశ్వాసంతో ఉన్నత లక్ష్యాలను చేరుకునేలా 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' నిపుణులు మార్గనిర్దేశం చేయను న్నారు. అలాగే గురుకుల ఉపాధ్యాయులకు

మిగతా 2లో

## ఇంజనీరింగ్ విభాగంలో.. ఏం జరుగుతుందో ?

*(మొదటి పేజీ తరువాయి)*

ఇన్చార్జి ఏఈ గా ఇక్కడ విధులు నిర్వహిస్తూ రూ.కోట్లు ఖర్చు చేసి అధునాతన గృహం నిర్మించుకున్నాడని ఇది చాలాక మరొకటి కూడా శంకుస్థాపన చేశాడని సమాచారం.

ఖాళీ పడ్డ ఈఈ సీటుపై డీఈల కన్ను ?

అనంతపురం నగరపాలక సంస్థలో మొత్తం సత్యనారాయణ, సుబ్బయ్య, సుభాష్, కృష్ణారావు, దాక్షాయనిలు డీఈలుగా ఉన్నారు. వీరిలో అత్యంత తెలివైన వ్యక్తిగా సత్యనారాయణ పేరు వినబడుతుంది. ఒకరి విషయాలలో తలదూర్చకుండా అన్ని పనులను అలా అలా చేసుకుని పోతున్నారట మూడో కంటికి తెలియకుండా. ఇక సుభాష్ విషయానికొస్తే మొదటి నుండి ఎన్ని అవినీతి ఆరోపణలు వచ్చిన నిలదొక్కుకొని తట్టుకొని పనులు చేయించుకుంటూ ముందుకు దూసుకెళ్తున్నారు. సుబ్బయ్యది కూడా మాట నేర్పరితనం ఏదీ కాదనడంట, ఇస్తే వద్దనడంట, ఇక దాక్షాయని విషయం పెద్దగా చెప్పనవసరం లేదు గతంలో ఈమె పనితీరు ఇక్కడి కొందరికి నచ్చక ప్రభుత్వానికి సరెండర్ లేఖ కూడా పంపారు. ఇక మిగిలినది కృష్ణారావు ఈయన వ్యవహారం ఎలా ఉంటుందంటే వారం దరికన్నా సీనియర్ అయినప్పటికీ అంతా తనకే తెలుసు , తాను మాత్రమే నిజాయితీగా ఖచ్చితంగా ఉంటానని అందరితో చెప్పుకుంటూ ఎవరైనా ఏదైనా అభిమానంతో ఇస్తే మాత్రం తీసుకుంటారని సమాచారం. అయితే వీరందరిలో ఆ ఈఈ ఇన్చార్జ్ సీటు ఎవరికి వరిస్తుందో అన్నదే ప్రస్తుతం కార్యాలయంలో పెద్ద చర్చ నడుస్తుంది. అందుకు కారణం కూడా లేకపోలేదట, త్వరలో కొన్ని ఒత్తిళ్ల కారణంగా ప్రస్తుత సుపరింటెండెంట్ సెలవులో వెళ్లే అవకాశం లేకపోలేదని, ఆయన సెలవులో వెళితే అప్పుడు ప్రస్తుత ఇంచార్జ్ ఈఈనే ఎస్ఈ ఇంచార్జిగా కూడా బాధ్యతలు అప్పగించే అవకాశంఉందనికార్యాలయ వర్గాలసమాచారం. ఏది ఏమైనా నగరపాలక ఇంజనీరింగ్ విభాగంలో ఎప్పుడు ఏం జరుగుతుందో.. అని కార్యాలయ వర్గాలు ఆసక్తిగా గమనిస్తూ.. అంతటా చర్చించుకుంటున్నారు.

## గిరిజన విద్యార్థుల సమగ్ర వికాసానికి చారిత్రాత్మక ముందడుగు

ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థుల మానసిక ధోరణిని అర్థం చేసుకుని మరింత సమర్థవంతంగా బోధించే నైపుణ్యాలను పెంపొం దించనున్నారు.జిల్లాకలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమ ంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధులు కుమార్ నాయక్, కుమార్ నాయుడు, ప్రవీణ్ కుమార్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, "గిరిజన విద్యార్థుల ప్రతిభలో ఎవరికీ తీసిపోరు.యోగా,ధ్యానం, వ్యక్తిత్వ వికాస శిక్షణతో వారు విద్యలోనే కాకుండా జీవితంలోనూఉన్నత శిఖరాలనుఅధిరోహించే అవకాశం ఈఒప్పందం ద్వారా లభిస్తుంది"అనిపేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్‌రామ్,బీసీసంక్షేమ శాఖఅధికారి రాజేంద్ర కుమార్ రెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖఅధికారి శ్రీరాములునాయక్, గురుకుల పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు

## ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన : ఎమ్మెల్యే కాలవ.

ప్రజలను కలుస్తున్నప్పుడు ప్రతి ఇంటి నుంచి తమకు అపూర్వమైన ఆదరణ లభిస్తోందని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి ఏదో ఒక రూపంలో ఆర్థిక ప్రయోజనం అందుతోందని పేర్కొన్నారు. 'తల్లికి వందనం', ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం, 'అన్నదాత సుఖీభవ', సామాజిక భద్రతా పింఛన్లు వంటి పథకాల ద్వారా ప్రజలకు ప్రభుత్వంఆర్థికంగా అండగా నిలుస్తోందన్నారు.ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలాలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల కారణంగా తాము సగర్వంగా ప్రజల ముందుకు వెళ్తున్నామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు భారీ మెజార్టీతో కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు నాయకత్వానికి మద్దతు ఇచ్చారని గుర్తుచేశారు. ప్రజలు అందిస్తున్న బలం, మద్దతు, ఆశీర్వాదంతో మరింత బాధ్యతగా పనిచేస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి, సంక్షేమాన్నిమరింతముందుకుతీసుకెళ్తామని కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, మాజీ కౌన్సిలర్లు టశీకశాల హనుమంతు, పోరాళ్ల పురుషోత్తం,మోపూరి అశోక్,బంగి శంకర్, పూజారి శివ,కడ్డీపుడీ మహబూబ్ బాషా,జమీల్ ఖాన్, రావుత్ రాజశేఖర్, ఎల్లప్ప, బేకరీ తిప్పేస్వామి,ఆటో వెంకటేశులు, అన్నే బసవరాజు,ఆనంద్, గుద్దిటి లోకేష్,అగ్రహారం కిరణ్,బట్టి తిప్పేస్వమి తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు, చిన్నారుల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం

▪ జగరాజుపల్లి ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ భద్రత, డ్రగ్స్‌పై అవగాహన ▪ 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించిన పోలీసులు




**పుట్టపర్తి ఆగస్టు 4 మనం న్యూస్ :** మహిళలు, బాలికలు, చిన్నారుల భద్రతతో పాటు సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని పుట్టపర్తి రూరల్ సీఐ సురేష్ కుమార్ తెలిపారు. మంగళవారం పుట్టపర్తి మండలం జగరాజుపల్లి ఆదర్శ పాఠశాల లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, పోక్సో చట్టం, బాల్య వివాహాల నిషేధం, మహిళలు, చిన్నారుల రక్షణకు అమల్లో ఉన్న చట్టాలపై విద్యార్థులకు వివరించారు. ప్రతి విద్యార్థిని తన హక్కులు, భద్రతకు సంబంధించిన అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పెరుగుతున్న సైబర్ నేరాలు, సోషల్ మీడియా మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తూ, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్ వంటి సామాజిక మాధ్యమాల్లో అపరిచితులతో పరిచయాలు పెంచుకోవద్దని, అనుమానాస్పద లింకులు ఓపెన్ చేయడం లేదా షేర్ చేయడం మానుకోవాలనిసూచించారు. అత్యవసర పరిస్థితు ల్లో శక్తి యాప్, డయల్-100, డయల్-112 సేవలను వినియోగించుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని తెలిపారు.మాదకద్రవ్యాలు విద్యా ర్థుల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తును తీవ్రంగా దెబ్బ తీస్తాయని, వాటికి పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. వేధింపులు, బెదిరింపులు లేదా ఇతర సమస్యలు ఎదురైతే తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు లేదా పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని, ప్రతి సమస్యలో పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఈగల్ పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులతో "డ్రగ్స్ వద్దు బ్రో" అంటూ ప్రతిజ్ఞ చేయించి, మాదకద్ర వ్యాల వ్యతిరేక ప్లేకార్డులను ప్రదర్శించారు. కార్యక్రమంలో పుట్టపర్తి రూరల్ ఎస్సై క్రాంతి, వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది ఉమాదేవి, ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## పెరవలిలో ఇంటింటికీ కూటమి ప్రభుత్వ రెండేళ్ల అభివృద్ధి సంక్షేమ పాలనపై విస్తృత ప్రచారం



మండల కన్వీనర్ మారుతీ నాయుడు

**సింగనమల జులై 4 మనంన్యూస్ :** శింగనమల మండలంలోని పెరవలి గ్రామంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసు కున్న సందర్భంగా శింగనమల శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు టీడీపీ మండల కన్వీనర్ గోరంట్ల మారుతి నాయుడు ఆధ్వర్యంలో మంతు నరేష్ క్లస్టర్ -3 పరిధిలోని 92, 93 బూత్ లలో చేసిన కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథ కాలు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందించిన సేవలను వివరించారు. పారదర్శక పాలనతో అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు విశేష స్పందన తెలియజేసి, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమా లను అభినందించారు. ఈ కార్యక్రమంలో లాయర్ ఈశ్వర్ రెడ్డి, దేగల కృష్ణ మూర్తి, గుర్రం లక్ష్మీ నారాయణ, మాజీ కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, ఉల్లికల్లురంగారెడ్డి, శాలిని దొర, మాసుల చంద్ర మోహన్, బీసీ నాగేంద్ర, చంద్రరాయుడు, సి.వెంకటేశు, విశ్వనాథ్ రెడ్డి, పెద్దిరెడ్డి, వెంకటరాముడు, కొయ్యగూర పెద్దన్న, బండి పరశురాముడు మాజీ సర్పంచ్ రాజు, అట్లే రామాంజనేయులు, మోహన్ నాయుడు, ఓబులేసు యూనిట్ ఇన్చార్యులు బూత్ ఇంచార్జు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనే సాగు పద్ధతులపై రైతులకు శాస్త్రవేత్తల అవగాహన




- మల్లాపల్లి ఆర్ఎస్‌కేలో రైతులకు శిక్షణ కార్యక్రమం
- వేరుశనగ, కంది పంటలను పరిశీలించి శాస్త్రీయ సూచనలు
- వర్షాభావ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన

**గోరంట్ల ఆగస్టు 4 మనం న్యూస్ :** ఎల్‌నినో ప్రభావంతో ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతు లు శాస్త్రీయ పద్ధతులను అనుసరించి ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని వ్యవసాయ శాస్త్ర వేత్తలు సూచించారు. గోరంట్ల మండలం మల్లాపల్లి రైతు సేవా కేంద్రం (ఆర్ఎస్‌కే)లో మంగళవారం రైతులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కదిరి వ్యవ సాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ బి.వి. భాస్కర్ రెడ్డి, శాస్త్రవేత్త ఎం. శ్రీనివాసాచారి, డి. అనిత, గోరంట్ల వ్యవసాయ అధికారి బి. శంకర్ నాయక్ పాల్గొని ఎల్‌నినో పరిస్థితుల్లో అనుసరించాల్సిన శాస్త్రీయ సాగు విధానాలు, డ్రైలాండ్ టెక్నాలజీలు, వర్షాభావ పరిస్థితుల్లో పంటల నిర్వహణపై రైతులకు వివరించారు.అనంతరం కొత్తపల్లి, గుమ్మయ్యగారి పల్లి గ్రామాల్లోని వేరుశనగ, కంది పంటలను పరిశీలించి రైతులకు పంటల సంరక్షణపై సూచ నలు అందించారు. బెట్ట పరిస్థితుల్లో రసం పీల్చే పురుగుల ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కొత్తపల్లి గ్రామంలో ఫక్రుద్దీన్ పొలంలోని 40 రోజుల వేరుశనగ పంటలో రసం పీల్చే పురుగుల ఉధృతి అధికంగా ఉన్నట్లు గుర్తించి, నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 17.8 ఎస్ఎల్ 60 మి.లీని 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచి ంచారు. అలాగే సెనగ పచ్చ పురుగు నివారణకు ఇండాక్సాకార్బ్ 200మి.లీ లేదా ఫ్లూబెండియామైడ్ 40 మి.లీ మందును 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరాకు పిచికారీ చేయాలని వివరించారు. మల్లాపల్లి గ్రామంలో పీఎండీఎస్ పద్ధతిలో సాగు చేసినపంటలనుశాస్త్రవేత్తలు,వ్యవసాయ అధికా రులు, ఆర్ఎస్‌కే సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావం ఏర్పడే అవకా శాలు ఉన్నందున తక్కువ వ్యవధిలో పండే, కరు వును తట్టుకునే పంట రకాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. కొర్రలో గరుడ రకం 60 రోజుల్లో కోతకు వచ్చి బెట్టను తట్టుక ుంటుందని తెలిపారు. అలాగే తక్కువ వర్షపాతం పరిస్థితుల్లో వేరుశనగకు ప్రత్యామ్నాయంగా సజ్జ, కొర్ర, ఉలవలు, పెసర వంటి పంటలను సాగు చేయాలని సూచించారు.వర్షాభావ పరిస్థితుల్లో వేరుశనగ పంటపై కరువు ప్రభావాన్ని తగ్గించేందుకు ఆకులపై ఒక శాతం కేఎన్‌ఓ3 లేదా 19-19-19 నీటిలో కరిగే ఎరువును లీటరు నీటికి 10 గ్రాముల చొప్పున కలిపి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమం లో నర్సింపల్లి, మల్లాపల్లి, గోరంట్ల, వడిగేపల్లి రైతు సేవా కేంద్రాల సిబ్బంది, ఏఈఓ లలిత, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు



# కలగళ్ల బ్లాక్ మెయిలింగ్ రిపోర్టర్లపై భగ్గుమన్న ఉపాధి హామీ కూలీలు



**కూడేరు ఆగస్టు 4 మనంన్యూస్:** మండలంలోని కలగల గ్రామంలో గత వారం రోజుల క్రితం ఉపాధి హామీ పథకంలో భాగంగా భారీగా అక్రమాలు జరుగుతున్నట్టు కొన్ని పత్రిక దినపత్రికలో కథనాలు వచ్చాయి. అంతటితో ఆగకుండా కలెక్టరేట్ గ్రీవెన్స్ కార్యాలయం లో అర్జీలు ఇచ్చారు. ఇచ్చిన అర్జీ అనంతపూర్ ఉన్నతాధికారులకు సమాచారం వెళ్ళగా ఈరోజు కలగళ్ల గ్రామ ఉపాధి హామీ పథకం అవినీతి గూర్చి విచారణ చేయటానికి కలగళ్లలోని ఆర్ఎస్కే కేంద్రంలో ఉపాధి హామీ కూలీలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వచ్చిన అర్జీ పై ఆరా తీశారు ఆరా తీయడంతోటి గ్రామంలోని ఉపాధి హామీ కూలీలు బగ్గుమని అధికారులపై విరుచుకు పడ్డారు ఇప్పుడు అర్జీ ఇచ్చిన రిపోర్టరు ఫీల్డ్ అసిస్టెంట్‌కు 40 వేల రూపాయలు లంచం డిమాండ్ చేశాడని ఈ సందర్భంగా వాయిస్ రికార్డింగ్ సాక్షాలతోటి అధికారులకు సూచించారు ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ కలగళ్ల గ్రామంలో ఇద్దరు బ్లాక్మెయిల్ రిపోర్టర్లు ఉన్నారని అందులో



ఒక రిపోర్టర్ మాత్రం కేవలం రెండు మూడు నెలలు మాత్రమే అయిందని రిపోర్టర్గా వచ్చి కొంతకాలమయింది కానీ ఇంకొక రిపోర్టర్ అవినీతిలో మహాముధరని గత ప్రభుత్వంలో ఐదేళ్ల అధికారాన్ని అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా అవినీతి అక్రమాలకు పాల్గొన్నాడని ఈ సందర్భంగా అధికారులపై ఫైర్ అయ్యారు మొత్తం గ్రామంలో ఉన్న ఉపాధి హామీ కరువుబుక్కులు అన్నిటిని డిలీట్ చేశాడని డిలీట్ చేసే అధికారం తనకు ఎవరిచ్చారని ఎప్పటికైనా తన బండారం బయటపడుతుందని కరువు బుక్కులను డిలీట్ చేశారని తెలిపారు కానీ దొంగే దొంగ అన్నట్టుగా గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిని దాచి నేడు ఏదో అంతా అయిపోతుందని పేపర్లకు ఇచ్చి తమ గ్రామ పరువును తీస్తున్నాడని ఆగ్రహంతో ఊగిపోయారు దీనికి మద్దతుగా టిడిపి నాయకులు ఈశ్వరయ్య జయరాం బోయ వెంకటేష్ హరినాథ్ రామాంజనేయులు అంజన గౌడ్ అమర్నాథ్ రెడ్డి ప్రస్తావిస్తూ అడ్డగోలుగా అవినీతి చేసినటువంటి మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ చర్యలు తీసుకోకుండా రిపోర్టర్ ముసుగు వేసుకొని బ్లాక్ మెయిల్ చేసిన రిపోర్టర్‌ని ప్రశ్నించడం పోయి ఏ ఆధారం లేకుండా కలెక్టర్ ఆఫీస్‌లో అక్రమాలు జరిగాయని ఏ సంవత్సరం కూడా వేయకుండా మీరు ఎలా వస్తారు అయ్యా విచారణకు అని అధికారులకు సమాధానం ఇవ్వడంతో అధికారులు అర్జీ ఇచ్చిన రిపోర్టర్‌కు మొబైల్ ద్వారా కాల్ చేశారు కొద్దిసేపటి తర్వాత రిపోర్టర్ ఇద్దరు రావడంతో ఇక్కడకు వచ్చిన తర్వాత వారు చేసిన అవినీతి అంతా బయటకు రావడంతో అధికారులు మీ వద్ద ఆధారాలు ఉన్నాయా అని అడగడంతో ఆ రిపోర్టర్లు ద్వామ ఆఫీస్ లోనే ఆధారాలు సమర్పిస్తామని చేసేదేమీ లేక సమాధానం చెప్పి తిరిగి

- మద్దతుగా కలగళ్ల టీడీపీ నాయకులు
- కలగళ్ల ఉపాధిహామీ పథకం గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చిన రిపోర్టర్ల నివేదికపై నేడు కలగళ్ల ఆర్ఎస్కెలో సమగ్ర విచారణ
- విచారణ వచ్చింది ఒకటి బట్టబయలు అయింది ఒకటి కంగు తిన్న బ్లాక్మెయిల్ రిపోర్టర్లు
- బ్లాక్మెయిలింగ్ రిపోర్టర్ల సంచలనాత్మక నిజాలు బయటికి రావడంతో నివ్వరపోయిన అధికారులు



వెళ్లిపోయారు ఉపాధి హామీ కూలీల యొక్క కరువు బుక్కులు డిలీట్ చేశారని కూలీలు వాపోవడంతో అధికారులందరూ మండల అధికారులకు మొబైల్ ద్వారా సమాచారాన్ని కనుక్కొని త్వరితగతిన అందరికీ కరువు బుక్కులు వచ్చే విధంగా న్యాయం చేస్తామనిఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు టిడిపి నాయకులు మండల టెక్నికల్ ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధి హామీ పథకం సిబ్బందిజిల్లా అంబుడ్స్ పర్సన్ పద్మనాభ రెడ్డి ద్వామా కార్యాలయం అనంతపురం జిల్లా మరియు ఏపీడి చెన్నకేశవులు, ఏపీవో పోలేరయ్య, అనంతపురం క్లస్టర్ అనంతపురం జిల్లా అధికారులు పాల్గొన్నారు

# ప్రతి రైతు పంట భీమా చేయించుకోండి



**ఓడి చెరువు ఆగస్టు 4 మనం న్యూస్ :** ఖరీఫ్ కింద పంట సాగు చేసిన ప్రతి రైతు పంటల బీమా చేసుకోవాలని కదిరి సహాయ వ్యవసాయ సంచాల కులు సనావుల మండల వ్యవసాయ అధికారి ఇలియాజ్ అహ్మద్ రైతులను కోరారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని బాబా సాహెబ్ పల్లి, వెంకటాపురం గ్రామాలల్లో వారు పర్యటించి రైతులకు సూచనలు సలహాలు అందజేశారు. బాబాసాహెబ్ పల్లిలో కుళ్ళాయప్ప సాగు చేసిన వరి పొలాన్ని పరిశీలించారు. వెంకటాపురంలో రైతు వెంకటరమణ రెడ్డి సాగు చేసిన టమోటా పొలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ ప్రధాన మంత్రి పంటలఫసల్ బీమా పథకం కింద పంటల బీమా నమోదుకు ఆగస్టు 15 వ తేదీ వరకు సమయం ఉన్నదన్నారు.. మండలం లోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పంటలకు బీమా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ పథకం కింద రైతులు ఎకరాకు చెల్లించవలసిన ప్రీమియం వివరాలు కంది 102, మొక్కజొన్న 165, రాగి 100, ఆముదం 100, వరి 200 రూపాయలు. రైతులు సి ఎస్ సి కేంద్రాలు, బ్యాంకులు, మీసేవ కేంద్రాలు లేదా ఆన్ లైన్ సేవల ద్వారా పంటల బీమా నమోదుచేసుకోవచ్చునితెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిఇలియాజ్, ఎఈ ఓ వెంకటేష్, రైతుసేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# డిసిఓ మాట తప్పారు

– జై భీమ్ రావు భారత్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు గట్టు రామాంజనేయులు



**అనంతపురం ఆగస్టు 4 మనంన్యూస్ :** అనంతపురం జిల్లా కేంద్రంలోని డిసిఓ కార్యాలయం ముందర మంగళవారం నిరసన కార్యక్రమాన్ని జై భీమ్ రావు భారత్ పార్టీ అనంతపురం జిల్లాఅధ్యక్షులుగట్టురామాంజనేయులు ఆధ్వర్యంలో చేయడం జరిగింది. డిసిఓ మాట తప్పారు కలెక్టరేట్ వద్ద ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక 50 సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలియజేస్తూ ఉండగా కలెక్టర్ స్పందించి వెంటనే ఎస్సీ ఎస్టీ డిఆర్‌డిఏపిడి తదితరుల అధికారులు శిబిరం వద్దకు వచ్చి మాటివ్వడం జరిగింది. జిల్లాలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలు మూడు ఓపెన్ చేస్తామని శిబిరం వద్దకు వచ్చి మాట ఇచ్చి ప్రైవేట్ బిల్డింగులైన తీసుకొని మేము ప్రారంభిస్తామని మాట ఇచ్చి మాట తప్పియున్నారు. పేద విద్యార్థులు కలెక్టర్ వద్దకు తిరుగుతూ కాళ్లుఅరిగిపోయేలాతిరుగుతున్న పట్టించుకోకుండా కాలయాపన చేసి అడ్మిషన్లన్నీ అయిపోయిన తర్వాత ఇంకా ఇవ్వకూడదని ఉద్దేశంతో స్కూల్లను ఓపెన్ చేయలేదు. ఇలా మాట తప్పినందుకు ఈ విషయంపై గురుకులలా విద్యార్థుల కోసం చలో విజయవాడ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. వీటిలో భాగంగా 4/08/2026 తేదీన జై భీమ్ రావు భారత్ పార్టీ మరియు 50 సంఘాల ప్రతినిధులతో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సమావేశంలో జై భీమ్రావు భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు రామాంజనేయులు మరియు సంఘాల నేతలు అయిన బోయ దొర ఆదినారాయణ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులైన కె.పి నారాయణస్వామి, రాచేపల్లి రామాంజనేయులు వారి బృందం విద్యార్థి సంఘ నేతలు నాగేష్ యనముల నరేష్ వెంకీ ఆలం భాష మాల మహానాడు ఏసు పాదం ఎంహెచ్‌పి ఎస్ నారాయణస్వామి, గొడ్డుమర్రి నరసింహమూర్తి మద్దెల చెరువు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం




గుడిబండ ఆగస్టు 4 మనంన్యూస్ : కొంకల్లు, బూదిపల్లి గ్రామల్లో యూరియా మరియు డిఏపి తక్కువ మోతాదులో వాడకం గురించి మరియు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన బీమా ప్రీమియం చెల్లించడానికి గడువు ఆగస్టు 15 వరకు ఉందని వ్యవసాయ అధికారి వీర నరేష్ పేర్కొన్నారు. కంది, మొక్కజొన్న, ఆముదం, రాగి, వరి వేసిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని తెలియజేయడమైనది. అదేవిధంగా యూరియాను పంటల మోతాదుకు మించి వాడకూడదని అదేవిధంగా పంటవేసిన రైతులు మాత్రమే ఎరువులను రైతు సేవా కేంద్రం ద్వారా తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. పంట వేయని రైతులు అనవసరంగా తీసుకొని దళారులకు అమ్మవద్దని ఇలా చేయడం ద్వారా తోటి రైతులు నష్టపోయి ఇబ్బంది పడతారని తెలియజేస్తూ అదేవిధంగా రైతుల నుండి దళారులు ఎవరైతే యూరియా బస్తాలను కొనుగోలు చేసి నిల్వ ఉంచి రైతులకు మళ్ళీ అధిక ధరలకు అమ్ముతారో అలా కొనుగోలు చేసి అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకొనబడతామని హెచ్చరించారు. అందరూ దీనికి సహకరించాలని రైతులందరినీ కోరారు. అదేవిధంగా బూదిపల్లి గ్రామంలో వర్షాధారం కింద వేసిన పంటను తనిఖీ చేయడం మరియు పంట నమోదు కార్యక్రమంను కూడా తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వీర నరేష్, రైతు సేవ కేంద్రం అధికారులు రంగనాథ్, ఆయా గ్రామాల రైతులు, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.



# రైస్ గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్



**ఓడి చెరువు ఆగస్టు 4 మనంన్యూస్ :** ఓ డి చెరువు మండల కేంద్రంలోని రైస్ కూడా గిడ్డంగిని మంగళవారం శ్రీ సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తనిఖీ చేశారు. మండల తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి స్టాక్ పాయింట్ నందు నిల్వ ఉన్న స్టాక్ ను పరిశీలించారు. స్టాక్ పాయింట్ నుంచి చౌకదాన్ని డిపోలకు తరలిస్తున్న నిత్యవసర వస్తువుల వివరాలను సంబంధిత రికార్డులను పరిశీలించారు. కొత్తగా వచ్చిన క్యూ ఆర్ బేస్డ్ పీడీఎస్ పంపిణీ విధానం పై సంబంధిత అధికారులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొండకమర్లలోని చౌక ధాన్యపు డిపోకి వెళ్లి తనిఖీ చేశారు. రైతులకు తూకాలుసక్రమంగావేయించిసకాలంలోబియ్యాన్నిఅందించాలని సూచించారు.

# మదిగుబ్బలో ఎంపీడీవో పర్యటన

**ఆత్మకూరు ఆగస్టు 4 మనంన్యూస్ :** మండల పరిధిలోని మదిగుబ్బ గ్రామాల్లో ఎంపీడీవో నాగకృష్ణయ్య మంగళవారం పర్యటించి ఆకస్మిక తనిఖీలు చేశారు పర్యటనలో భాగంగా స్వర్ణ కార్యాలయాలను సందర్శించారు పంచాయతీ సిబ్బంది యొక్క హాజరు పట్టికను పరిశీలించారు అనంతరం గ్రామంలో ప్రకటించి అపరిశుభ్రత పైప్ లైన్ లీకేజీ వాటర్ ప్లాంట్ ను పరిశీలించారు సమస్యల పరిష్కారణకు పంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుని పరిష్కరించాలని ఆదేశించారు ఎంపీడీవో వెంట గ్రామ పంచాయతీ సిబ్బంది పరమేశ్వర్ రెడ్డి ఉన్నారు



## మధుగిరి శ్రీ దండిమారమ్మకు విశేషప్రత్యేక పూజలు



**మడకశిర,ఆగస్టు 04 మనంన్యూస్:** కర్నాటకలోని తుమకూరు జిల్లా,తాలూకా కేంద్రమైన మధుగిరి పట్టణంలో వెలసిన శ్రీదండిమారమ్మకు ఆషాఢమాసం మూడవ మంగళవారం సందర్భంగా విశేష ప్రత్యేకపూజలునిర్వహించినట్లు దేవస్థానం పూజారప్ప తెలిపారు.ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి వివిధ పూలు,పూలమాలలు,నిమ్మపండ్లుహారాలు,వేపాకు హారంతోప్రత్యేకఅలంకరణచేసి,కుంకుమర్చనలుజరిపి,నైవేద్యంసమర్పించి మహా మంగళహారతితీర్థప్రసాదం వితరణ చేసారు.ఈ కార్యక్రమంలో ఈ ప్రాంతవాసులే కాక,కర్నాటక,ఉమ్మడిఅనంతపురముజిల్లాలకుచెందిన వివిధ ప్రాంతాలనుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మ వారి దర్శనం కోసం బారులు తీరారు

## కారు ఢీకొని యువకుడు మృతి



**పెనుకొండ ఆగస్టు 4 మనంన్యూస్ :** పెనుకొండ మండల పరిధిలోని గుట్టూరు నయారా పెట్రోల్ బంక్ ఎదురుగా జాతీయ రహదారిపై కారు ఢీకొని యువకుడు మృతి చెందాడు. కియా ఇండస్ట్రీస్ ఎస్ఐ రాఘవయ్య తెలిపిన వివరాల మేరకు చెన్నై కొత్తపల్లి మండలం న్యామద్దల గ్రామానికి చెందిన నాగభూషణ కుమారుడు ఉపేంద్ర(20) అనే యువకుడు అమ్మ వారిపల్లి కోకాన్ కంపెనీలో పనిచేస్తున్నాడని,పని ముగించుకొని స్వగ్రామానికి వెళ్లేందుకు గుట్టూరు నయారా పెట్రోల్ బంక్ ఎదురుగా రహదారి దాటుతుండగా హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడని, సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించామన్నారు. స్థానికుల సమాచారం మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని తెలిపారు.

## వరుణుడి కరుణ కోసం కరువు రాయికి పూజలు



**గుడిబండ ఆగస్టు 4 మనంన్యూస్ :** వర్షాలు లేక విలవిలలాడుతున్న ప్రజానీకం వరుడు కరుణిస్తాడన్న నమ్మకంతో గ్రామాల్లో వివిధ రకాల పూజలు నిర్వహిస్తున్నారు. ప్రకృతి వర్షాలు లేకపోవడంతో పచ్చని చెట్లు, పశువులు తినే గడ్డి ,బోరు బావుల్లో నీరు ఎండిపోయాయి. పొలాల్లో వేసిన పంటలు ఎండిపోతున్నాయి. కరువు తాండవం ప్రారంభం అవుతుందేమోనని ఆందోళన ప్రజల్లో రేకెత్తుతోంది. ఈ తరుణంలో గ్రామాల్లో గాడిదలకు పూజలు, చెరువుల్లో ప్రార్థనలు, ఇళ్ళ ముందర ముద్దు మారమ్మలు, కరువు రాళ్లకు పూజలు పూజలు గ్రామాల్లో నిర్వహిస్తున్నారు. ఇలాంటి పూజలే గుడిగంటమండలంచిగతుర్పి గ్రామంలో మంగళవారం నిర్వహించారు . గ్రామ నడిబొడ్డున ఉన్న కరువు రాయికి 101 బిందెలతో నీటి అభిషేకం నిర్వహించారు.పూజలు చేశారు. తదనంతరం గ్రామ దేవత అయిన కొల్లాపురమ్మకు విశేష పూజలు నిర్వహించారు. ముద్ద మారమ్మలకు పూలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తహశీల్దారును మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి మండల అధ్యక్షుడు బి.గోపాల్

**కూడేరు ఆగస్టు 4 మనంన్యూస్ :** కూడేరు మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం నందు మంగళవారం రోజున మండల బిజెపి అధ్యక్షులు బోయ గోపాల్ తహశీల్దారు మోహన్ కుమార్ ను మర్యాదపూర్వ కలిసి శాలవాకప్పి సన్మానించారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు బోయ గోపాల్ మాట్లాడుతూ కార్యాలయానికి వివిధ సమస్యలపై వస్తున్న ప్రజల యొక్క సమస్యలను పరిశీలించి అర్హత మేరకు సమస్యల పరిష్కార దిశగా కృషి చేయాలని బోయ గోపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు మల్లొబులు, నాగేంద్ర కె. రామాంజనేయులు, విశ్వనాథ్, రాముఓబులేసు,శివాజీ, వి.రామాంజనేయులు,వీరన్నతదితరులు పాల్గొన్నారు



## సిలిండర్లు రాళ్లతో, ధర్నాలు చేయడం అరాచకం కాదా




- నీకు టికెట్ రాదన్న భయం వెంటాడుతుంది
- మేము పయ్యావులకు భారీ మెజార్టీ తెచ్చేందుకు కృషి చేస్తాం
- బీసీలను ఆదుకున్న ఘనత టీడీపీదే
- పయ్యావుల చొరవతో మండల రూపురేఖలే మారాయి
- జిల్లా దేశం నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య , తగ్గుపర్తి రాధాకృష్ణ

**బెలుగుప్ప ఆగస్టు 4 మనంన్యూస్ :** సిలిండర్లు, రాళ్లతో ధర్నాలు చేసి శాంతి భద్రతలకు విఘాతం కల్పించి అరాచకాలు సృష్టించేందుకే వైసీపీ నాయకులు ధర్నాలు చేస్తున్నారని జిల్లా తెలుగుదేశంనాయకులు మల్లికార్జున,పెద్ద తిప్పయ్య, రాధాకృష్ణ లు ధ్వజమెత్తారు. మంగళవారం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వేశ్వర్ రెడ్డికి టికెట్ రాదన్న భయం వేటాడుతుందని వారు పేర్కొన్నారు. నెల్లూరు సభలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి హయాంలో అభివృద్ధి జరిగిందని పొగడడంతో మాజీ సీఎం జగన్ విశ్వేశ్వర రెడ్డికి టికెట్ ఇవ్వడానికి అయిష్టంగా ఉన్నట్లు సమాచారం అందడంతో విశ్వేశ్వర రెడ్డి ఆ భయంతో సైకోల వ్యవహరిస్తున్నారని వారు తెలిపారు. సమస్యలపై శాంతియుతంగా ధర్నాలు చేయలే కానీ అలా కాకుండా సిలిండర్లు, మట్టిపెల్లలు, రాళ్లతో ధర్నాలు నిర్వహిస్తారని వారు తెలిపారు. నియోజకవర్గంలో శాంతిభద్రతల కు విఘాతం కల్పించడానికి విశ్వేశ్వర్ రెడ్డి ఇలా అలజడి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. రాజకీయ భవిష్యత్తు కోసమే ఇలా వ్యవహరించడం తగదన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు రెడ్డి, కరణం ల వ్యవస్థలను రద్దుచేసి మండల వ్యవస్థను ప్రవేశపెట్టడం జరిగిందని వారు తెలిపారు. దీంతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని వారు తెలిపారు. మంత్రి పయ్యావులచొరవతోమండల రూపురేఖలే మారాయని తెలిపారు. 3వేల కోట్లకు పైగా హంద్రీనీవా కాలువఆధునీకరణ, 90కోట్లతో బూదిగుమ్మ బ్రిడ్జి, మండలంలోని పలు గ్రామాల్లో సిమెంట్ రోడ్లు తారురోడ్లు నిర్మించడం జరిగిందని వారు పేర్కొన్నారు. వైసిపి హయాంలో ఒక అభివృద్ధి అయినా జరిగిందా అని తాము చర్చకు సిద్ధమంటూ వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కన్వీనర్సునీల్,ఆవులన్నమాజీసర్పంచ్ రామ్మోహన్ చౌదరి,విరుపాపల్లిరాధాకృష్ణ,నరసాపురం రామకృష్ణ,బెలుగుప్పపిఎసిఎస్అధ్యక్షులు కంచి రాముడు బెలుగుప్ప ఎస్సీ కాలనీకి చెందిన నడిమింటి తిప్పేస్వామి, గుండ్లపల్లి దేవప్ప, అంకంపల్లి శీనా, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## అనుమతి లేకుండా బోర్లు వేస్తే రిగ్ సీజ్.. చట్టపరమైన చర్యలు తప్పవు

– ఎల్‌నీనో ప్రభావంతో వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా భూగర్భ జలాల సంరక్షణపై అధికారుల అప్రమత్తం



**లేపాక్షి,ఆగస్టు 04,మనం న్యూస్:** రాబోయే కాలంలో ఎల్‌నీనో ప్రభావం కారణంగా వర్షపాతం తగ్గి తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్న నేపథ్యంలో భూగర్భ జలాలను పరిరక్షించేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు లేపాక్షి తహసీల్దార్ కార్యాలయంలో బోర్ ఏజెంట్లు, గ్రామ రెవెన్యూ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో తహసీల్దార్ సౌజన్య లక్ష్మి మాట్లాడుతూ, భూగర్భ జలాల వినియోగంపై ప్రభుత్వం అమలు చేస్తున్న నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సంబంధిత అధికారుల అనుమతి లేకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ కొత్త బోర్లు వేయరాదని స్పష్టం చేశారు. నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా బోర్లు తవ్వినట్లు గుర్తిస్తే బోర్ రిగ్ వాహనాలను వెంటనే సీజ్ చేయడంతో పాటు యజమానులు, నిర్వాహకులపై చట్టపర మైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామ రెవెన్యూ అధికారులు తమ పరిధిలో బోర్ల తవ్వకాలపైనిరంతరంనిఘాఉంచాలని, అక్రమంగా బోర్లు వేస్తున్న సమాచారం తెలిసిన వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని ఆదేశించారు. బోర్ ఏజెంట్లు కూడా ప్రభుత్వ నిబం ధనలకు అనుగుణంగా వ్యవహరించి భూగర్భ జలాల పరిరక్షణలో సహకరించాలని కోరారు. ఎల్‌నీనో ప్రభావంతోభవిష్యత్తులో తాగునీరు, సాగునీటి సమస్యలుతలెత్తేఅవకాశాలు ఉన్నందున ముందస్తు జాగ్రత్తలుతీసుకోవడంఅత్యంత అవసరమని తహసీల్దార్ పేర్కొన్నారు. భూగర్భ జలాల సంరక్షణలో ప్రజలు,బోర్ ఏజెంట్లు, అధికారులుసమిష్టిగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

## ఎస్సీ కాలనీ స్మశాన వాటికకు స్థలం కేటాయింపు

'ఇంటింటా టీడీపీ'లో ప్రజల సమస్యలపై వెంటనే స్పందన.. గ్రామీణాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్న నేతలు





**ధర్మవరం , ఆగస్టు 4, మనం న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. టీడీపీ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు 'ఇంటింటా టీడీపీ' కార్యక్రమంలో భాగంగామంగళవారం మండలంలోని దర్మసమల, నేలకోట, నేలకోట తండా గ్రామాల్లో పార్టీ నాయకులు విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. పర్యటనలో భాగంగా నేలకోట గ్రామ ఎస్సీ కాలనీ వాసులు తమకు స్మశాన వాటిక కోసం స్థలం కేటాయించాలని నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై పరిటాల శ్రీరామ్ ఆదేశాలతో స్థానిక తహసీల్దార్‌తో మాట్లాడి స్మశాన వాటికకు స్థలం కేటాయించేలా చర్యలు చేపట్టారు. కేటాయించిన స్థలాన్ని త్వరలోనే జేసీబీతో చదును చేయిస్తామని నాయకులు హామీ ఇచ్చారు. సమస్యకు తక్షణమే పరిష్కారం లభించడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా, తమకు సొంత స్థలాలు ఉన్నప్పటికీ హౌసింగ్ పథకం కింద ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకుని చాలా కాలమైనా మంజూరు కాలేదని పలువురు నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. ఈసమస్యనుఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని టీడీపీ నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహేష్ చౌదరి, మేకల రామాంజనేయులు, గొట్లూరు శ్రీనివాసులు, ఫణికుమార్, విజయ్ సారథి, జంగం నరసింహులు, పవన్, కళ్యాణ్, విజయ్ చౌదరి, అమరసుధాకర్,బాబు రవి, కిష్టప్ప, రాజా నాయక్, కృష్ణా నాయక్, రామమోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, దేవా, కోటప్ప తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఆధారం ఉన్న రైతులు పశుగ్రాసం సాగు చేయాలి



**– ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**

**రాయదుర్గం ఆగష్టు 4 మనం న్యూస్ :** వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో పశుగ్రాస కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు ప్రణాళికతో విస్తృతంగా పశుగ్రాసాన్ని సాగు చేయాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు. నీటి వసతి ఉన్న ప్రతి రైతు తమ పశువులతో పాటు తోటి రైతుల పశువులకు కూడా ఉపయోగపడేలా సామూహిక పశుగ్రాస సాగు చేయాలని పిలుపునిచ్చారు. రాయదుర్గం మండల పరిధిలోని వేపరాల గ్రామ చెరువులో సామూహిక పశుగ్రాస పెంపక కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటల సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం ఉందన్నారు. అదే సమయంలో పశువులకు అవసరమైన మేత కొరత ఏర్పడకుండా ముందుగానే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. పశుగ్రాసం సాగును ప్రోత్సహించేందుకు 'హరిత గోపాలం' పథకం కింద ఎకరాకు రూ.56 వేల వరకు సబ్సిడీని ప్రభుత్వం అందిస్తోందని వివరించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పశుగ్రాసం సాగు వైపు ముందుకు రావాలని కోరారు. పశుగ్రాస సాగును ప్రోత్సహించేందుకు పశుసంవర్ధక, వ్యవసాయ, నీటిపారుదల శాఖల అధికారులు, మండల పరిషత్ అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. వేపరాల్ల చెరువులో 100 ఎకరాల్లో 2,000 కిలోల పశుగ్రాస విత్తనాలను సాగు చేయడం అభినందనీయమన్నారు. పశుగ్రాసాన్ని సంరక్షించేందుకు 68 మంది రైతులు స్వచ్ఛందంగా ముందుకు రావడం శుభపరిణామమన్నారు. ఈ 100 ఎకరాల్లో సాగయ్యే పశుగ్రాసం విలువ సుమారు రూ.1.25 కోట్ల వరకు ఉంటుందని తెలిపారు. తుంగభద్ర ప్రాజెక్టు పరిధిలో నీటి లభ్యత తగ్గడం వల్ల ఈ ఏడాది సాగు విస్తీర్ణంపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం కొంత నీరు అందుబాటులోకి వస్తున్నప్పటికీ, పంటల సాగుకు అవసరమైన స్థాయిలో నీరు లభిస్తుందా లేదా అన్నది ఇప్పుడే చెప్పలేని పరిస్థితి ఉందన్నారు. వేపరాల గ్రామంలో సాగు చేస్తున్న పశుగ్రాసం చుట్టుపక్కల ఐదు గ్రామాలకు చెందిన సుమారు మూడు వేల పశువులకు ఉపయోగపడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో సుమారు 58 వేల పశువులు,లక్ష60వేలవరకుగొర్రెలు, మేకలు ఉన్నందున వాటన్నింటిని రక్షించుకోవాల్సిన అవసరం మనపై ఉందన్నారు. నీటి వసతి ఉన్న ప్రతి రైతు పశుగ్రాసం సాగు చేసేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. వర్షాభావ పరిస్థితుల్లో బోర్లు ఎప్పుడు ఎండిపోతాయో తెలియని అయోమయ పరిస్థితి నెలకొందన్నారు. అందువల్ల తడి పంటలు సాగు చేయకుండా, ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వీలైన చోట్ల పశుగ్రాసాన్ని సాగు చేస్తే మీ పశువులతో పాటు మీ గ్రామంలోని పశువులను కూడా కాపాడినవారవుతారని, అలాగే ఆదాయం కూడా వస్తుందని సూచించారు. వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో క్షేత్రస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రభుత్వం సమీక్షలు నిర్వహిస్తూ, నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందిస్తుందని చెప్పారు. రైతులు తమ సొంత పిల్లల్లాగా పశువులను కూడా పెంచుకుంటు న్నారన్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా మనందరిపై ఉందన్నారు. ఈరోజు పశుగ్రాసం సాగు చేస్తేనే రేపటి పశుగ్రాస కొరతను నివారించగలమన్నారు. కావున నీటి ఆధారం ఉన్న ప్రతి రైతు పశుగ్రాస సాగుకు ముందుకు రావాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కురుబ హనుమంతు,మార్కెట్ యార్డ్ చైర్మన్ యూ. హనుమంత రెడ్డి,రఘు, మాజీ సర్పంచ్ రాజశేఖర్, కేంచానపల్లి సిద్ధప్ప, మురళి,సోము నాగిరెడ్డి హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.



# మల్బరీలో కీటక, వ్యాధి నిర్వహణపై సాంకేతిక ప్రదర్శన

**ధర్మవరం, ఆగష్టు 4, మనంన్యూస్ :** "నా పట్టునాఅభిమానం-2.0 కార్యక్రమంలో భాగంగా మంగళవారం రేగటిపల్లి గ్రామంలో మల్బరీలో సమగ్ర కీటక, వ్యాధి నిర్వహణపై సాంకేతిక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ప్రాంతీయ పట్టు పరిశోధనా కేంద్రం, అనంతపురం శాస్త్రవేత్త డా. రమ్య వి.ఎస్. మల్బరీలో సంభవించే ప్రధాన కీటకాలు, వ్యాధుల ఉత్పత్తి కారణాలు, వాటి ఆర్థిక ప్రభావం, శాస్త్రీయ నివారణ, సమగ్ర నిర్వహణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం రైతులు అధికంగా ఎదుర్కొంటున్న వేరు కుళ్లు (రూట్ రాట్) వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలను వివరించారు.వ్యాధి నియంత్రణలో భాగం గా మొక్కల



మధ్య సరైన దూరం పాటించడం, నేల పీహెచ్ స్థాయినిపరీక్షించి అవసరమైన సవరణలు చేపట్టడం, సేంద్రియ కార్బన్ శాతాన్ని పెంచేం దుకు సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలని సూచించారు. అనంతరం వేరు కుళ్లు వ్యాధి సమగ్ర నిర్వహణపై క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించారు.సాఫ్ మందును లీటరు నీటికి 2 గ్రాముల చొప్పున కలిపి మొక్కల అడుగు భాగంలో పోయాలని, 10 రోజుల వ్యవధిలో రెండోసారి అదే విధంగావినియోగించాలని సూచించారు. అనంతరం మరో 10 రోజుల తర్వాత మూడో విడతలో మిస్టర్ ప్రోను లీటరు నీటికి 5 మిల్లీలీటర్ల చొప్పున కలిపి,వ్యాదిసోకిన ప్రతిమొక్కకు 10 లీటర్ల ద్రావణం, సమీపంలోని ఆరోగ్యకరమైన ప్రతి మొక్కకు 5 లీటర్ల ద్రావణాన్ని నేలలో పోయాలని రైతులకు ప్రదర్శించి వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయిజిల్లాపట్టుశాఖ సంయుక్త సంచాలకురాలు శోభారాణి, ధర్మవరం సహాయ సంచాలకురాలురాజేశ్వరి,పట్టుఅభివృద్ధిఅధికారి దామోదర్‌తో పాటుఇతర శాఖ అధికా రులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలోహాజరైనపట్టురైతులుశాస్త్రవేత్తలు, అధికారులతో తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.


# మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి: యూటీఎఫ్





**ధర్మవరం, ఆగష్టు 4 మనం న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను కూటమి ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం ధర్మవరం పట్టణంలో యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా పట్టణ శాఖ అధ్యక్షుడు జింక హరికృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. రామకృష్ణనాయక్,రాష్ట్ర కౌన్సిలర్ మేరీ వరకుమారి, జిల్లా కార్యదర్శి నాగేందమ్మ పాల్గొన్నారు. మున్సిపల్ పాఠశాలలకు అర్బన్ ఎంఈఓ పోస్టులను కేటాయించాలని,విద్యార్థులసంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలని వారు కోరారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై స్పందిస్తూ, 12వ పీఆర్సీ కమిటీ చైర్మన్‌ను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. చైర్మన్ నియామకంలో జాప్యం జరిగితే 29 శాతం మధ్యంతర భృతి (ఐఆర్), పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలు, సంపాదిత సెలవుల మంజూరు తదితర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. 2010కు ముందు నియమితులైన ఉపాధ్యాయులను టెట్ పరీక్ష నుంచి మినహాయించాలని,ఇందుకు విద్యా హక్కు చట్టం-2009లోని సెక్షన్ 23(1)కు సవరణ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో చర్చించాలని సూచించారు. చట్ట సవరణ జరిగే వరకు ప్రత్యేక టెట్ పరీక్షలను ఆఫ్‌లైన్‌విధానంలో నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో హెచ్.రామాంజనేయులు, ఎం. రాం ప్రసాద్,బిల్లే రామాంజనేయులు, ప్రదీప్, రవిశేఖర్, అజయ్ కుమార్, బి. ఆంజనేయులు తదితర యూటీఎఫ్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# హిరేగుంటనూరు శ్రీ ద్యామలాంభ దేవికి విశేషప్రత్యేక పూజలు



**మడకశిర,ఆగష్టు 04 మనంన్యూస్:** కర్నాటకలోని చిత్రదుర్గ జిల్లా,తాలూకా హిరే గుంటనూరు గ్రామంలో వేలసిన శ్రీ ద్యామలాంభ దేవికి ఆషాఢ మాసం మూడవ మంగళవారం సందర్భంగా విశేష ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవస్థానం పూజారప్ప మంజునాథ్ స్వామి,మనోజ్ స్వామిలు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి వివిధ పూలు,పూలమాలలు, వేపాకు హారంతో ప్రత్యేక అలంకరణచేసి,కుంకుమర్చనలు జరిపి, నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి తీర్థ ప్రసాదం వితరణ చేసారు.దేవాలయం అభివృద్ధి కమిటిసేవా ట్రస్ట్‌ఆధ్వర్యంలోభక్తులకు అన్నదానం నిర్భహించారు. ఈ కార్యక్రమంలో ఈ ప్రాంతవాసులే కాక,కర్నాటక, ఉమ్మడి అనంతపురము జిల్లాలకు చెందిన వివిధ ప్రాంతాలనుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మ వారి దర్శనం కోసం బారులు తీరారు.

# భక్తిరసంలో మునిగిన ఏలుకుంట్ల...!

**సల్లాపరమ్మ జ్యోతుల బాణాల మహోత్సవం...**

**బోనాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు**





**ధర్మవరం, ఆగష్టు 4, మనంన్యూస్ :** మండలంలోని ఏలుకుంట్ల గ్రామంలో గ్రామదేవత సల్లాపరమ్మ అమ్మవారి జ్యోతుల బాణాల మహోత్సవం మంగళ వారంభక్తిశ్రద్ధలమధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామీణ సంప్రదాయాలకు అద్దం పట్టేలా జరిగిన ఈ వేడుకల్లో గ్రామ స్థులు, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవాల్లో భాగంగా గ్రామంలోని పెద్దమ్మ గుడి వద్ద భక్తులు జ్యోతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జ్యోతులను శిరస్సుపై ధరించి సంప్రదాయ వాద్యాల నడుమ గ్రామప్రధానవీధులగుండా శోభాయాత్రగా బయలుదేరారు. జ్యోతుల బాణాల వెంట దున్నపోతు, పొట్టేళ్లను ఊరేగించడం ఉత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శోభాయాత్ర సల్లాపరమ్మ అమ్మవారి ఆలయానికి చేరుకున్న అనంతరంభక్తులుబోనాలుసమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబాల శ్రేయస్సు,గ్రామాభివృద్ధి కోసంఅమ్మవారినిప్రార్థిస్తూ మొక్కుబడులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల జయజయధ్వానాలు, సంప్రదాయ వేడుకలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఉత్సవాన్ని గ్రామ పెద్దలు, యువకులు,మహిళలు సమన్వయంతో నిర్వహించగా, గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందారు. గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలనుప్రతిబింబించేలా జ్యోతుల బాణాల మహోత్సవం వైభవంగా సాగింది.





## టీడీపీ కన్వీనర్ చేతుల మీదుగా పాస్ పుస్తకాలు పంపిణీ



**చిలమత్తూరు, ఆగస్ట్ 04, మనం న్యూస్** : మండల పరిధిలోని పలగలపల్లి పంచాయతీ కానుగమాకులపల్లి రెవెన్యూ గ్రామభూములకు రీ సర్వే పూర్తి అవ్వడంతో పట్టాదారు పుస్తకాలను మంగళవారం పంపిణీ చేశారు. గ్రామ సచివాలయం వద్దజరిగినకార్యక్రమానికి టీడీపీ మండల కన్వీనర్ శ్రీనివాసులుముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ భూరీసర్వే పూర్తిఅయితేభూ సమస్యలన్నీ పరిష్కారమవుతాయాని తెలిపారు. కూటమి ప్రభుత్వం రీ సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తోందని చెప్పారు. సర్వే సమయంలో అధికారులు రైతులతో సమన్వయం చేసుకుని ముందుకు పోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ తహసీల్దార్ ( రీ సర్వే) రవితేజ, వైస్ ఎంపీపీ బయప్ప, నరసింహయ్య, సురేంద్ర యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, వేంకటశివారెడ్డి, శ్రీనివాస్, మంజునాథ్, నారాయణ స్వామి తదితర నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.




## ఇనాం భూమి కబ్జా నుండి కాపాడాలి

తహసీల్దార్‌కు సీపీఎం నాయకులు వినతిపత్రం అందజేత



**చిలమత్తూరు, ఆగస్ట్ 04, మనంన్యూస్** : మండల పరిధిలోని కొడికొండ గ్రామ పరిధిలోని ప్రభుత్వ మంగళ ఇనాం భూమిపై జరుగుతున్న కబ్జా ప్రయత్నాలనునిలిపివేయాలని సీపీఎంనాయకులు ఫిరంగి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. కొడికొండ పొలం సర్వే నెం.183-4లో ఉన్న 74 సెంట్ల ప్రభుత్వ భూమిని కొందరునకిలీ వారసులనుసృష్టించిస్వాధీనం చేసుకునేం దుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు తహశీల్దార్ ప్రసన్న లక్ష్మీనారాయణకువినతిపత్రంఅందజేశారు.కార్యక్రమంలో సీపీయం నాయకులు పాల్గొన్నారు.

## రైతు సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఉద్దేహాల్ యువకుడు శర్మస్ వలి ఎంపిక

**బొమ్మనహాల్ ఆగష్టు 4 మనంన్యూస్** : మండలం ఉద్దేహాల్ గ్రామానికి యువకుడుకి జిల్లాలో సముచిత స్థానం లభించింది.ఇక వివరాల్లోకి వెళితే మండలం లోని ఉద్దేహాల్ గ్రామానికి చెందిన సర్మస్వలి ఇండియన్ ఫార్మర్స్ యూనియన్- ఫార్మర్స్ గవర్నమెంట్ జిల్లా అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు జిల్లాలో స్థానం కల్పించడం ఎంతో ఆనందం గా ఉందని నేటి నుండి మరింత భాధ్యత పెరిగింది కావున రైతులసమస్యలపరిష్కారం,సంక్షేమం కోసం నిరంతరంకృషిచేస్తానని తెలిపారు.ఆయన నియామకంపై గ్రామ ప్రజలు, రైతులు, స్నేహితులు,పలువురునాయకులు హర్షంవ్యక్తంచేస్తూశుభాకాంక్షలు తెలిపారు.



## ప్రతి ఇంటికి అభివృద్ధి - ప్రతి కుటుంబానికి సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- గోరంట్లలో ఇంటి-ఇంటికీ తెలుగుదేశం కార్యక్రమానికి శ్రీకారం
- ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించిన నాయకులు



**గోరంట్ల, ఆగస్టు 4 మనం న్యూస్ :** రాష్ట్ర మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే లక్ష్యంతో మంగళవారం గోరంట్ల పట్టణంలోని బూత్ నెం.238 (రెడ్డివారివీధి)లో "ఇంటి-ఇంటికీ తెలుగుదేశం - రెండేళ్ల నమ్మకం.. ప్రతి ఇంటి అభివృద్ధికి అంకితం" కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెనుకొండ నియోజకవర్గ అబ్జర్వర్ రాయల్ నరసింహారావు, రాష్ట్ర సాగర్ కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి రమణ, మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, హస్తకళల డైరెక్టర్ పులేరు సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.నాయకులు ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. మై టిడిపి యాప్ ద్వారా కుటుంబాల వివరాలను నమోదు చేస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు.గోరంట్ల మండలంలో చేపడుతున్న రహదారి అభివృద్ధి పనులు, బాలికల హాస్టల్,బాలురహాస్టల్, త్వరలో ప్రారంభం కానున్న అన్నా క్యాంటీన్, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం మంత్రి సవితమ్మ తీసు కుంటున్న చర్యలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో సిక్స్ మ్యాన్ కమిటీ సభ్యులు, వివిధ హోదాల్లోని పార్టీ నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, బూత్ కన్వీనర్లు, డీలర్లు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



## యువతను ఆకర్షిస్తున్న టీ కేఫ్‌లు...!

ధర్మవరంలో కొత్త ట్రెండ్.. చాయ్‌తో చిట్‌చాట్‌కు చిరునామా...



**ధర్మవరం, ఆగస్టు 4, మనం న్యూస్ :** ఒకప్పుడు టీ అంటే చిన్న హోటల్‌లో తాగి వెళ్లిపోవడమే. ఇప్పుడు అదే టీ.. కొత్త రూపంలో యువతనువిశేషంగా ఆకట్టుకుంటోంది. ధర్మవరం పట్టణంలోటీ కేఫ్‌ల సంస్కృతి వేగంగా విస్తరిస్తోంది. కదిరి గేటు సమీపంలోని బత్తలపల్లి రోడ్డు ఇరువైపులా, పోతుకుంట రోడ్డుతో పాటు ప్రధాన వీధుల్లోవరుసగాటీకేఫ్‌లు వెలుస్తున్నాయి. ఆధునిక అలంకరణ, విభిన్న రకాల టీలు, ప్రశాంత వాతావరణంతో ఇవి యువతకు కొత్త సమావేశ కేంద్రాలుగా మారాయి.ఉదయం కళాశాలలు, కార్యాలయాలకు వెళ్లే ముందు, సాయంత్రం విధులు ముగిసిన తర్వాత యువత ఎక్కువగా ఈ కేఫ్‌లకే చేరుతోంది. స్నేహితులతో కబుర్లు చెప్పుకోవడం, సెల్ఫీలు దిగడం, సోషల్ మీడియాలో సమయం గడపడం వంటి వాటికి ఈ కేఫ్‌లు అనువైన వేదికలుగా నిలుస్తున్నాయి. ఒక కప్పు టీతో గంటల తరబడి స్నేహితులతో సరదాగా గడుపుతున్నారు. ఆహ్లాదకరమైన వాతావరణం...టీ కేఫ్‌లలో అల్లం టీ, ఇరానీ టీ, మసాలా టీ, గ్రీన్ టీ, కుల్హడ్ టీ, చాక్లెట్ టీ వంటి అనేక రకాల పానీయాలు అందుబాటులో ఉండటంతో యువత ఆసక్తి చూపుతోంది.టీతో పాటు స్నాక్స్, ఫాస్ట్‌ఫుడ్, కూల్‌డ్రింక్స్ వంటి వంటకాలు కూడా విక్రయిస్తున్నారు. తక్కువ ధరలోనే ఆహ్లాదకరమైన వాతావరణం లభిస్తుండటంతో విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు సైతం ఇక్కడికి వస్తున్నారు.ఉపాధికి అవకాశాలు టీ కేఫ్‌ల సంఖ్య పెరగడంతో స్థానికంగా పలువురు





యువకులకు ఉపాధి లభిస్తోంది. కొందరు స్వయం ఉపాధి మార్గంగా టీ కేఫ్‌లను ఏర్పాటు చేసి మంచి ఆదాయం పొందుతున్నారు. ముఖ్యంగా సాయంత్రం వేళల్లో కేఫ్‌లు సందడిగా మారుతుండటంతో వ్యాపారం ఊపందుకుంటోంది.మారుతున్న జీవనశైలికి అద్దం...పట్టణ జీవనశైలిలో వస్తున్న మార్పులకు టీ కేఫ్‌లు ప్రతిబింబంగా నిలుస్తున్నాయి. కుటుంబసభ్యులతోపాటు స్నేహితుల సమావేశాలు, చిన్నపాటివేడుకలు, పుట్టినరోజు సంబరాలు కూడా ఈ కేఫ్‌లలోనే నిర్వహిస్తున్నారు. దీంతో టీ కేఫ్‌లు కేవలం టీ తాగే ప్రదేశాలుగా కాకుండా సామాజిక అనుబంధాలకు వేదికలుగా మారుతున్నాయి.

## సబ్సిడీ బియ్యం విక్రయాలు అభినందనీయం

- నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణపై ప్రభుత్వం మరింత దృష్టి సారించాలి
- రాష్ట్ర చైర్మన్, రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య (క్యాప్కో)జి. సురేష్ కుమార్



**పుట్టపర్తి ఆగస్టు 4 మనంన్యూస్ :** రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో సామాన్య, పేద ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని అందుబాటు ధరలో అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించడం అభినందనీయమని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య (క్యాప్కో) రాష్ట్ర చైర్మన్ జి. సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.బహిరంగ మార్కెట్ ధరతో పోలిస్తే కిలోకు సుమారు రూ.10 వరకు తక్కువ ధరకు స్పెషల్ ఫైన్ బియ్యాన్ని ఆధార్ కార్డు ఆధారంగా ప్రతి వ్యక్తికి 10 కిలోల చొప్పున అందించడం పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు.ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్, శాఖ వైస్ చైర్మన్ శ్రీ ఢిల్లీ రావు, ఐ.ఏ.ఎస్., కమిషనర్ శ్రీ కె. కన్నబాబు, ఐ.ఏ.ఎస్., డైరెక్టర్ శ్రీవాస్ న్యూ పూర్ అజయ్ కుమార్ ఐఏఎస్ ,చొరవతో ఈ ప్రత్యేక విక్రయ కార్యక్రమాన్ని ప్రారంభించడం అభినందనీయమని తెలిపారు. అలాగే రానున్న రోజుల్లో కందిపప్పు, పామాయిల్ వంటి నిత్యావసర వస్తువులను కూడా తక్కువ ధరలకు అందుబాటులోకి తీసుకువస్తామని ప్రభుత్వం ప్రకటించడం వినియోగదారులకు ఊరటనిచ్చే నిర్ణయమని పేర్కొన్నారు.ప్రత్యేక విక్రయ కేంద్రాల్లో బియ్యం నిరంతరం అందుబాటులో ఉండేలా అధికారులు కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టి ఎక్కడా కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.విస్తృత ధరల నియంత్రణకు విజ్ఞప్తి...కేవలం బియ్యానికే పరిమితం కాకుండా, బహిరంగ మార్కెట్లో విక్రయించే ఇతర నిత్యావసర సరుకులు, పప్పుధాన్యాలు, వంట నూనెలు, కూరగాయల ధరలపై కూడా ప్రభుత్వం సమర్థవంతమైన ధరల నియంత్రణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.కృత్రిమ కొరత సృష్టిస్తూ ధరలను పెంచే వ్యాపారులు, బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడే వారిపై వినియోగదారుల ప్రయోజనాల దృష్ట్యా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.అలాగే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో ప్రత్యేక విక్రయ కౌంటర్లను ఏర్పాటు చేసి, గ్రామీణ ప్రాంత ప్రజలకు కూడా ఈ పథకం సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.వినియోగదారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నిత్యావసర వస్తువుల ధరల స్థిరీకరణకు ప్రభుత్వం మరిన్ని సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని జి. సురేష్ కుమార్ కోరారు.

## డీఈఓని కలిసిన ఎస్టీయు సంఘం నాయకులు



**అనంతపురం, ఆగస్టు 04,మనంన్యూస్** : అనంతపురం జిల్లాకు నూతనంగా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఆయుబ్ హుస్సేన్ ని ఎస్టీయునాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. డీఈవోకి ఆహ్వానం పలుకుతూ అనంతపురంలో విద్యాభివృద్ధికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు. అలాగే పెండింగ్ లో వున్న ఉపాధ్యాయ సమస్యలైన మెడికల్ బిల్లులు, ఇతర ఫైల్ లు అపరిష్కృతంగా ఉన్నాయని వాటినిపరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణారెడ్డి ప్రధానకార్యదర్శి సిద్ధపు రామాంజనేయులు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిసూర్యుడు, రాష్ట్రఆర్థిక కమిటీ మెంబర్ వి రాజశేఖర్, రాష్ట్ర కౌన్సిలర్, రాష్ట్రమున్సిపల్ఉపాధ్యాయుల కమిటీ కన్వీనర్ బి.పణి భూషణ్, రాష్ట్ర కౌన్సిలర్ శశికళ, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ సుధాకర్, జిల్లా సీనియర్ నాయకులు విరుపాక్షిగౌడ్,ఎన్.చంద్రశేఖర రావు, పి.జనార్ధన, ఆర్కే నాయుడు, జయరాం, విజయ్‌కుమార్,రాజన్న,నగర ప్రధానకార్యదర్శికే.మల్లికార్జున, నగర నాయకులురమేష్,ఎం.నాగభూషణం,బి.నారాయణస్వామి,జి.మధు,కృష్ణమ నాయుడు, కిరణ్ వెంకటేశులు కే.నాగేంద్ర తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అభ్యాస్ కాలేజీలో ఫైర్ మాక్ డ్రిల్

**అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించిన జిల్లా ఫైర్ ఆఫసర్ లింగమయ్య**




**అనంతపురం ఆగస్టు 04 మనంన్యూస్** : అనంతపురం జిల్లా కేంద్రం లోని గుత్తి రోడ్డులో ఉన్న అభ్యాస్ జూనియర్ కళాశాలలో మంగళవారం అగ్ని మాపకశాఖ అధికారులు ఫైర్ మాక్ డ్రిల్ నిర్వహించారు. జిల్లా ఫైర్ ఆఫసర్ లింగమయ్య విద్యార్థులకు అగ్నిప్రమాదాలపై అవగాహనకల్పించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్‌రామాంజనేయులు, సిఈఓధనుంజయ, డైరెక్టర్ కవిత, ప్రిన్సిపాల్ యండిఖాన్,బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## బ్రాహ్మణపల్లి హౌసింగ్ కాలనీని ఆకస్మికంగా తనిఖీ

**పుట్టపర్తి, ఆగస్టు 4 మనంన్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌మంగళవారం ఉదయం పుట్టపర్తి సమీపంలోని బ్రాహ్మణపల్లి హౌసింగ్ కాలనీనిఆకస్మికంగా సందర్శించి గృహ నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. కాలనీలో జరుగుతున్న పనులను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన సంబంధిత అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.లేఅవుట్‌లోని ప్రతి ఇంటికి సంబంధించినపూర్తి సమాచారాన్నిసేకరించి ప్రత్యేకఫార్మాట్‌లో సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆన్‌లైన్ డేటా ఆధారంగా బేస్‌మెంట్ స్థాయి నుంచి పూర్తయిన గృహాల వరకు నిర్మాణ పురోగతి, లబ్ధిదారుల వివరాలు, పనులస్థితిగతులను సమగ్రంగా నమోదు చేసి తక్షణమే నివేదిక అందించాలని సూచించారు.వివిధ కారణాలతో నిలిచిపోయిన గృహ నిర్మాణాలను గుర్తించి, లబ్ధిదారులతోమాట్లాడి వెంటనేపనులుపునఃప్రారంభించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు ప్రతి ఇంటి నిర్మాణాన్ని వేగవంతం చేసి, లబ్ధిదారులకు త్వరితగతిన ఇళ్లు అందేలా కృషి చేయాలని సూచించారు.ఈ తనిఖీలో జిల్లా హౌసింగ్ అధికారి వెంకటనారాయణ, డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డీఈఈ), తహసీల్దార్ సంహిత, మున్సిపల్ అధికారులు, హౌసింగ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

# చిన్నారి తొలి పుట్టినరోజు వేడుకలకు సేవా సుగంధం



**పంచాయతీ కార్మికులకు వస్త్రాల పంపిణీ – అన్నదానం**

**గోరంట్ల ఆగస్టు 4 మనంన్యూస్ :** ఆర్భాటాలకు దూరంగా...సమాజసేవకు పెద్దపీట వేస్తూ చిన్నారి తొలి పుట్టినరోజును ఆదర్శవంతంగా నిర్వహించిన ఘటన గోరంట్ల పట్టణంలో చోటుచేసుకుంది. గోరంట్ల పట్టణానికి చెందిన అన్నం మణికంఠ, రాజేశ్వరి దంపతుల ఏకైక కుమార్తె అన్నం రాధా రత్నం మొదటి పుట్టినరోజు సందర్భంగా పంచాయతీ కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేసి, దాదాపు 40 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రతిరోజూ ప్రజల పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమించే పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను సత్కరిస్తూ వారికి కొత్త బట్టలు అందజేయడం విశేషంగా నిలిచింది. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో సుమారు 40మంది కార్మికులు పాల్గొని భోజనం చేశారు. ఈ సందర్భంగా అన్నం మణికంత, రాజేశ్వరి దంపతులు మాట్లాడుతూ, చిన్నారి పుట్టినరోజును కేవలం కుటుంబ వేడుకగా కాకుండా సమాజానికి ఉపయోగపడేసేవా కార్యక్రమాలతో నిర్వహించడం ఎంతోఆనందంగాఉందన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.కార్యక్రమానికి హాజరైన బంధుమిత్రులు, స్థానికులు చిన్నారి రాధా రత్నానికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతోచిరంజీవిగావర్ధిల్లాలని ఆశీర్వదించారు. సేవా కార్యక్రమాలతో చిన్నారి తొలి పుట్టినరోజును నిర్వహించిన అన్నం మణికంత–రాజేశ్వరి దంపతులను పలువురు అభినందించారు



# విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే బండారు శ్రావణి**



**శింగనమల ఆగస్టు 4 మనం న్యూస్ :** శింగనమల మండల పరిధిలోని తరిమెల గ్రామంలో ప్రభుత్వ జిల్లా ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం కోసం స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఉచితంగా లైట్లు, ఫ్యాన్లను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కొరతపై స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వ నిధులతో సమకూర్చిన ఫ్యాన్లు, లైట్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, విద్యార్థులకు అందజేశారు. క్లాస్ రూముల్లో వెలుతురు, గాలి సరిగ్గా లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారనే విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి తక్షణమే స్పందించి ఈ సామగ్రిని అందజేయడం విశేషం.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు చదువుకోవడానికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం మన అందరి బాధ్యత అని అన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు తీసిపోని విధంగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామనీ హామీ ఇచ్చారు. విద్యార్థులు ఈ వసతులను సద్వినియోగం చేసుకుని, బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.పాఠశాల సిబ్బంది/ప్రధానోపాధ్యాయుల ఎమ్మెల్యే చొరవపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా క్లాస్ రూముల్లోఫ్యాన్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడేవారని,ఇప్పుడు ఈసమస్య తీరినందుకు ఎమ్మెల్యేకి ప్రత్యేకకృతజ్ఞతలుతెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతమే లక్ష్యం..

**మాజీ మండల కన్వీనర్ పోతిరెడ్డితో ఉషశ్రీ చరణ్ భేటీ**

**పెనుకొండ ఆగస్టు 4 మనం న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ అభ్యర్థి, స్టీల్ లేడీగా పేరుగాంచిన ఉషశ్రీ చరణ్ మాజీ మండల కన్వీనర్ దుద్దేబండ కొట్లోపోతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధి, బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆమె కోరారు. గతంలో కొందరు నాయకుల అనాలోచిత నిర్ణయాలు, స్వార్థపూరిత చర్యల కారణంగా పార్టీకి దూరమైన నాయకులు, కార్యకర్తలను వ్యక్తిగతంగా కలిసి తిరిగి పార్టీతో కలిసి పనిచేసేలా ఉషశ్రీ చరణ్ ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని నాయకులు తెలిపారు.పార్టీలో ఐక్యతే విజయానికి పునాది అని పేర్కొంటూ, ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్తను సమన్వయం చేసుకుంటూ పెనుకొండ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు.రానున్న ఎన్నికల్లో పెనుకొండ కోటపై వైఎస్సార్‌సీపీ



జెండా ఎగురవేయడమే తమ సంకల్పమని, కార్యకర్తలందరూ సమిష్టిగా కృషి చేసి పార్టీ విజయానికి పాటుపడాలని ఉషశ్రీ చరణ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ బోయ నరసింహ, మండల కన్వీనర్ పుప్పం సుధాకర్ రెడ్డి, పెనుకొండ నియోజకవర్గం యూత్ ప్రెసిడెంట్ సల్లా సూర్య ప్రకాశ్ రెడ్డి, సోమందేపల్లి జడ్పీటిసి అశోక్,మాజీ మండల కన్వీనర్ నాగులూరు బాబు, మావుటూరు మాజీ సర్పంచ్ నాగరాజు,గుట్టూరు ఎంపీటీసీ నిర్మల నారాయణస్వామి, వీరనారాయణరెడ్డి, మహేంద్ర వాల్మీకి, అశ్వత్ నారాయణ రెడ్డి, గొందిపల్లి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# అగ్రి ఫారెస్ట్రీ రైతులకు పీఎన్‌పీ అండ



**20 లక్షలకుపైగా మొక్కల రీప్లాంటేషన్.. మనుగడకు ప్రత్యేక చర్యలు**

**ధర్మవరం ఆగస్టు 4 మనం న్యూస్ :** వర్షాకాలాన్ని పురస్కరించుకుని అగ్రి ఫారెస్ట్రీ ప్రాజెక్టు కింద రైతుల పొలాల్లో నాటిన మొక్కల సంరక్షణకు పార్ట్‌నర్స్ ఇన్ ప్రాస్పెరిటీ (పీఎన్‌పీ) సంస్థ విస్తృత చర్యలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షలకుపైగామొక్కలకు రీప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలను నాటుతోంది. కనగానపల్లిమండలంలోని పలు గ్రామాల్లో రైతుల పొలాలను మంగళవారం పీఎన్‌పీ మండల బ్లాక్ ఇన్‌చార్జ్ గవ్వల మధు పరిశీలించారు. మొక్కల ఎదుగుదల, మనుగడపై ఆరా తీసి రైతులకు అవసరమైన సూచనలు చేశారు. మొక్కల మనుగడ శాతాన్ని పెంచడం, ఆరోగ్యకరమైన పెరుగుదలను ప్రోత్సహించడం, దీర్ఘకాలిక స్థిరత్వాన్ని సాధించడమే రీప్లాంటేషన్ కార్యక్రమం లక్ష్యమని ఆయన తెలిపారు.పీఎన్‌పీ ఫీల్డ్ సిబ్బంది గ్రామాల్లో రైతులను నేరుగా కలిసి మొక్కల పరిస్థితిని పరిశీలిస్తున్నారని, ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలునాటడంతో పాటుశాస్త్రీయ పద్ధతుల్లో మొక్కల సంరక్షణ, తేమ పరిరక్షణ, నీటి నిర్వహణపై అవగాహనకల్పిస్తున్నట్లు చెప్పారు.మొక్కల పెరుగుదలకు అవసరమైన వెర్మీ కంపోస్ట్, కరాన్ ప్లస్, వీడర్లు, స్ప్రేడ్లు తదితర వ్యవసాయ పరికరాలు, ఇన్‌పుట్లను రైతులకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా జీవవైవిధ్య పరిరక్షణ, నేల సారవంతతపెంపు,వాతావరణ మార్పులను తట్టుకునే సామర్థ్యం పెరగడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు స్థిరమైన జీవనోపాధి అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.రైతుల భాగస్వామ్యంతో ప్రతి మొక్కను విజయవంతంగా పెంచి పర్యావరణపరిరక్షణతో పాటు స్థిరమైన జీవనోపాధి కల్పించడమే పీఎన్‌పీ సంస్థ లక్ష్యమని గవ్వల మధు తెలిపారు. కార్యక్రమంలో పీఎన్‌పీ ప్రతినిధులు,రైతులు పాల్గొన్నారు. అవసరమైతే దీనిని ఇంకా ఈనాడు జిల్లా పేజీ శైలిలో మరింత పదునైన శీర్షికలు, ఉపశీర్షికలతో కూడా సిద్ధం చేస్తాను.

# వరుణ దేవా... కురుణించవా..? రైతన్న ఎదురుచూపు



- పచ్చని పొలాలు పండుటాకులై... రైతన్న కళ్లలో కన్నీరు..
- ట్యాంకర్లతో నీళ్లు కొనుగోలు చేసి పంటను కాపాడే ప్రయత్నం
- బంగారం తాకట్టు... పంట మాత్రం ఎండబట్టు
- రైతుల బాధ వర్ణనాతీతం -- ప్రభుత్వం వెంటనే స్పందించాలి
- మరో 20 రోజులు వర్షం లేకపోతే పంట పూర్తిగా నష్టమే...
- శ్రీ సత్యసాయి జిల్లాలో వర్షాభావం తీవ్రం -- రైతులకు అత్యవసర సాయం అందించాలి





**గోరంట్ల ఆగస్టు 4 మనం న్యూస్ :** వరుణ దేవా... నేలకు వంగేదెప్పుడు..?" అంటూ శ్రీ సత్యసాయి జిల్లా రైతన్నలు ఆకాశం వైపు దీనంగా ఎదురు చూస్తున్నారు. ఒకవైపు మండుతున్న ఎండలు, మరోవైపు వర్షాభావం జిల్లాలో వ్యవసాయాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టాయి. వేలాది ఎకరాల్లో సాగు చేసిన వేరుశనగ, కంది, మొక్కజొన్న పంటలు నీటి కొరతతో కళ్లముందే ఎండిపోతుండటంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ ఏడాది మంచి వర్షాలు కురుస్తాయనే ఆశతో రైతులు లక్షలాది రూపాయలు అప్పులు చేసి సాగుకు సిద్ధమయ్యారు. కొందరు రైతులు బ్యాంకుల్లో రుణాలు తీసుకోగా, మరికొందరు తమ భార్యల బంగారు నగలు, కూతుళ్ల బంగారు ఆభరణాలు వడ్డీ వ్యాపారుల వద్ద తాకట్టు పెట్టి విత్తనాలు, ఎరువులు, మందులు కొనుగోలు చేశారు. కానీ ప్రకృతి సహకరించకపోవడంతో ఆ ఆశలన్నీ అడియాసలుగా మారుతున్నాయి. దాదాపు నెల రోజుల క్రితమే వేసిన కంది, వేరుశనగ, మొక్కజొన్న పంటలు వర్షం లేక పూర్తిగా వాడిపోతున్నాయి. మరో 15--20 రోజుల్లో వర్షం కురవకపోతే ఈ సీజన్‌లో పంటను పూర్తిగా మరిచిపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సాగునీటి వసతి ఉన్న కొద్దిమంది రైతులు మాత్రమే బోర్ల ద్వారా పంటలను కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. కొంతమంది రైతులు ట్యాంకర్ల ద్వారా పొరుగున ఉన్న బోరు బావుల నుంచి నీటిని కొనుగోలు చేసి, పైపుల ద్వారా



వేరుశనగ పొలాలకు నీరు అందిస్తూ పంటను కాపాడేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. అయితే ఈ ఖర్చు కూడా భరించలేని స్థితిలో చాలా మంది రైతులు ఉన్నారు. వర్షాభావం కారణంగా జిల్లాలో వందలాది బోర్లు ఎండిపోవడంతో తరిభూముల్లో సాగు చేసిన మొక్కజొన్న పంట కూడా ఎండుముఖం పట్టింది. పిల్లల చదువులు, పెళ్లిళ్లు, అప్పుల వడ్డీలు తీర్చాలనే ఆశతో సాగు చేసిన పంటలు నాశనం కావడంతో రైతు కుటుంబాలు తీవ్ర ఆందోళనలో ఉన్నాయి.రైతుల బాధలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో, సంబంధిత అధికారులు వెంటనే గ్రామాల వారీగా పంటలను పరిశీలించి నష్ట నివేదికలను ప్రభుత్వానికి పంపించాలని, వర్షాభావ మండలాలుగా ప్రకటించి రైతులకు తక్షణ ఆర్థిక సహాయం, ఇన్‌పుట్ సబ్సిడీ, రుణాల రీషెడ్యూలింగ్ వంటి ఉపశమన చర్యలు చేపట్టాలని రైతు సంఘాలు, రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## పెద్ద యల్లంపల్లిలో ఇంటింటా టీడీపీ కార్యక్రమం

**నల్లచెరువు ఆగస్టు 04 మనం న్యూస్:** మండల పరిధిలోని తలమర్లవాండ్లపల్లి పంచాయతీ పెద్ద యల్లంపల్లిలో మంగళవారం తెదేపా నాయకులు ఇంటింటా తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు.కదిరి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గుత్తా ప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, వాటికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గుత్తా ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తోందన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని తెలిపారు.కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని, ఆయన ఆధ్వర్యంలో కదిరి నియోజకవర్గం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.కార్యక్రమంలో నాయకులు శ్రీనాథ్ నాయుడు, ఐటీడీపీ మండల కన్వీనర్ వర్ల భరత్, ఇంతియాజ్, ప్రహ్లాద్, పతి నాయుడు, డీవీ తదితరులు పాల్గొన్నారు.

## 9 'చలో ఒంగోలు' విజయవంతం చేయాలి

**హిందూపురం (మనం న్యూస్) ఆగస్టు 4:** ఒంగోలులో ఆగస్టు 9న నిర్వహించనున్న మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ మహాసభను విజయవంతం చేయాలని మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ (ఎంఈఎఫ్) హిందూ పురం తాలూకా ఇన్‌చార్జ్ పి. శంకర్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హిందూ పురంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో మాదిగ ఉద్యోగుల సమీక్ష సమావేశం నిర్వహించి, జాతీయ మహాసభకు సంబంధించిన 'చలో ఒంగోలు' పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడిన పి. శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షుడు కే. సతీష్ కుమార్, మాదిగ ఆగస్టు 9న ఒంగోలులో జరిగే జాతీయ సదస్సుకు హిందూపురం తాలూకా వ్యాప్తంగా ఉన్న మాదిగ ఉద్యోగులు, యువత, సామాజిక వర్గ ప్రతినిధులు, మాదిగ జాతి ముద్దుబిడ్డలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మాదిగల సామాజిక, ఉద్యోగ, రాజ్యాంగ హక్కుల సాధన కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఎన్నో సంవత్సరాలుగా సాగిస్తున్న ఉద్యమాలు సమాజానికి దిశానిర్దేశం చేశాయని వారు పేర్కొన్నారు. ఉద్యోగుల ఐక్యతతో నిర్వహిస్తున్న ఈ జాతీయ మహాసభ చారిత్రాత్మకంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఆంజనేయులు, మాజీ ఎంఈఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ, మాజీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు శివశంకర్, ఆర్టీసీ కిరణ్, మున్సిపల్ ఫిలిప్, పవన్, ఏ. నాగరాజు, సద్లపల్లి మహేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## వరస దొంగతనాలకు చెక్ పెట్టిన కళ్యాణదుర్గం పోలీసులు

**- నలుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి ఆరు తులాల బంగారం 20 తులాల వెండి ఆభరణాలు స్వాధీనం.**



**కళ్యాణదుర్గం ఆగస్టు 4 మనం న్యూస్ :** కళ్యాణదుర్గం టౌన్ పరిధిలోని మారెంపల్లి, పార్వతినగర్, ఒంటిమిద్ద ప్రాంతాల్లో ఈ ఏడాది జనవరి 24, ఏప్రిల్ 24, మే 4 తేదీల్లో జరిగిన వరుస చోరీ కేసులను పోలీసులు ఛేదించారు. బెట్టింగ్, ఇతర చెడు వ్యసనాలకు అలవాటుపడిన నలుగురు నిందితులు రాత్రి వేళల్లో తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని ఇనుప రాడ్లతో తాళాలు బద్దలు కొట్టి లోపలికి ప్రవేశించి బంగారు, వెండి ఆభరణాలతో పాటు నగదును అపహరించినట్లు విచారణలో తేలింది. జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐపీఎస్



ఆదేశాల మేరకు, ఎస్డీపీఓ సి. రవిబాబు పర్యవేక్షణలో టౌన్ సీఐ వి. హరినాథ్, రూరల్ సీఐ సి. నీలకంఠేశ్వర ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం అనంతపురం రోడ్డులోని శ్రీ అక్కమ్మ బస్ షెల్టర్ వద్ద నిందితులను అదుపులోకి తీసుకుంది. నిందితుల వద్ద నుంచి రెండు తులాల బంగారు నెక్లెస్, ఒక తులం బంగారు చైన్, 126 గ్రాముల వెండి నడుము గొలుసు, బంగారు ఉంగరాలు, బంగారు కమ్మలు, వెండి ఉంగరం, నాలుగు జతల వెండి మెట్టెలతో పాటు పలు విలువైన ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. కేసును ఛేదించిన పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రెడ్డివారి పల్లి గ్రామంలో డోర్ టు డోర్

**- కార్యక్రమాన్ని ప్రారంభించిన క్లస్టర్ ఇంచార్జ్ ప్రభాకర్ రెడ్డి**

**అమడగూరు.ఆగస్టు.4 మనం న్యూస్ :** మండల పరిధిలోని రెడ్డివారి పల్లి గ్రామం పంచాయతీ లోని మంగళవారం నాడు డోర్ టు డోర్ పోగ్రామ్ ప్రారంభించడం జరిగినది అనంతరం గ్రామాలలో ఉన్న గ్రామస్తులుకు డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జిలు ప్రభాకర్ రెడ్డి కో- కన్వీనర్లు కాసుల వెంకటరమణ రమేష్ నాయుడుగ్రామస్తులతో మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు మీ సమస్యలు ఏమైనా ఉంటే ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవాలని వారు సూచించారు ఈ పోగ్రాంలో క్లస్టర్ ఇంచార్జ్ ప్రభాకరరెడ్డి రంగయ్య సర్వేయర్ సురేంద్ర స్టూడియోమూర్తి బూత్ కన్వీనర్ లు మరియు గ్రామ ప్రజలుపాల్గొనడం జరిగినది.





## పోలేరమ్మకు ఘనంగా బోనాలు

**నార్పల ఆగస్టు 4 మనం న్యూస్ :** మండల కేంద్రంలోని కోట వీధిలో కొలువైన పోలేరమ్మకు బోనాలను మహిళలు ఘనంగా సమర్పించారు. మంగళవారం పోలేరమ్మ కు మహిళలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. పోలేరమ్మకు చీర సారె తో పాటు ఒడిబియ్యం సమర్పించారు. పోలేరమ్మ దయతలచి సమృద్ధిగా వర్షాలను ఇవ్వాలని కోరుకున్నారు. ప్రతి ఏటా పోలేరమ్మకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటలక్ష్మి, సునీత, నాగరత్న, భాగ్యలక్ష్మి, హసీనా, అంజినమ్మ, ఆదెమ్మ, పద్మావతి, కుమారి, జయమ్మ, సావిత్రి, నారాయణమ్మ, సుమిత్ర, విజయ, ప్రమీల, లక్ష్మీదేవి, గీత, రజని, వరాలమ్మ, పద్మావతి, నాగవేణి, సరోజమ్మ పాల్గొన్నారు.



# తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవం... వారి సేవే పరమ పూజ..



- గుడిలో దేవుడిని వెతికే ముందు... ఇంట్లో ఉన్న అమ్మానాన్నలను గౌరవించండి
-కాశీ యాత్రల కంటే కన్నతల్లిదండ్రుల సేవే శ్రేష్ఠమైన ధర్మం
- వృద్ధాశ్రమాలకు కాదు... తల్లిదండ్రులకు మన హృదయంలో, మన ఇంట్లో స్థానం కల్పిద్దాం
- తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవం" అనే సందేశాన్ని బలంగా తెలుపుతూ... మనం లో ప్రత్యేక కథనం



**గోరంట్ల ఆగస్టు 4 మనం న్యూస్:** దేవుడి కోసం గుడి గడపలు తొక్కే ముందు... జన్మనిచ్చిన తల్లిదండ్రుల పాదాలకు నమస్కరించండి. ఎందుకంటే తల్లిదండ్రుల కన్నా మించిన దైవం ఈ సృష్టిలో లేదు. భగవంతుడిని చూడాలంటే ముందుగా అమ్మానాన్నల ముఖాల్లో చూడాలి. గుడిలో విగ్రహాన్ని దర్శించడం కంటే, ఇంట్లో ఉన్న ప్రత్యక్ష దైవాలైన తల్లిదండ్రులను ప్రేమగా పలకరించడం గొప్ప పుణ్యం. కోట్ల రూపాయలతో గుళ్లు కట్టించడం కాదు... వృద్ధాప్యంలో వారిని అనాథాశ్రమాల బాట పట్టకుండా, మన ఇంట్లో గౌరవంగా ఉంచడమే నిజమైన భక్తి. కాశీ యాత్రలు, యజ్ఞాలు, అన్నదానాల కంటే జన్మనిచ్చిన తల్లిదండ్రులను సేవించడం శ్రేష్ఠమైన ధర్మం. తల్లిదండ్రుల ఆశీస్సులే మనిషికి గొప్ప వరం... వారి సేవే జీవితంలో అత్యున్నత పూజ.

ఒక చిన్నారి దేవాలయానికి వెళ్లి "నాన్నా... దేవుడు కనిపించడం లేదు" అని అమాయకంగా అడిగితే, ఆ తండ్రి తన భుజాలపై ఎక్కించుకుని దేవుడిని చూపిస్తాడు. కానీ ఆ చిన్నారికి తెలియదు... దేవుడిని చూపిస్తున్న ఆ తండ్రే తన జీవితంలో మొదటి ప్రత్యక్ష దైవమని. ఇదే ప్రతి మనిషి జీవితంలోని గొప్ప సత్యం. మనకు జన్మనిచ్చి, పెంచి, నడిపించి, మన కష్టాలను తమ కష్టాలుగా మోసిన తల్లిదండ్రుల కంటే గొప్ప దేవుడు లేదు. వారి త్యాగం, ప్రేమ, మమత, ఆశీస్సులు ఏ యజ్ఞంతోనూ, ఏ పూజతోనూ కొలవలేనివి. అందుకే భారతీయ సంస్కృతి "మాతృదేవో భవ, పితృదేవో భవ" అని తల్లిదండ్రులను దైవ స్థాయిలో నిలబెట్టింది. నేడు భక్తి పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేసి గుళు కడుతున్నారు. కాశీ, రామేశ్వరం, తిరుమల వంటి పుణ్యక్షేత్రాలకు యాత్రలు చేస్తున్నారు. యజ్ఞాలు, యాగాలు, అన్నదానాలు నిర్వహిస్తున్నారు. ఇవన్నీ మంచివే. కానీ అదే సమయంలో తమను పెంచిన తల్లిదండ్రులు వృద్ధాశ్రమాల్లో ఒంటరిగా జీవించడం, వారి కళ్లలో ప్రేమ కోసం ఎదురుచూపులు కనిపించడం సమాజానికి బాధాకరమైన వాస్తవం. దేవుడిని సేవించడానికి లక్షలాది మంది ఉంటారు. కానీ మన తల్లిదండ్రులను సేవించే బాధ్యత మాత్రం మనదే. వారికి ప్రేమగా అన్నం పెట్టడం, వారి ఆరోగ్యం గురించి ఆరా తీయడం, వృద్ధాప్యంలో చేయూతగా నిలవడం, వారితో కొంత సమయం గడపడం---ఇవే నిజమైన పూజలు. కాశీలో యజ్ఞం చేసినా, రామేశ్వరంలో అన్నదానం చేసినా వచ్చే పుణ్యం కంటే, తల్లిదండ్రుల మనసును గెలుచుకోవడం గొప్ప పుణ్యం. రామాయణం, మహాభారతం వంటి భారతీయ ఇతిహాసాలు కూడా తల్లిదండ్రుల పట్ల గౌరవం, సేవ, కృతజ్ఞతనే పరమధర్మంగా బోధించాయి. తల్లిదండ్రులను గౌరవించిన కుటుంబంలోనే ఆనందం, శాంతి, ఐశ్వర్యం నిలుస్తాయి. వారి ఆశీస్సులే జీవితాన్ని విజయపథంలో నడిపించే గొప్ప వరం. దేవుడి కోసం గుడి గడపలు తొక్కే ముందు... మన ఇంట్లో ఉన్న ప్రత్యక్ష దైవాలైన తల్లిదండ్రుల పాదాలకు నమస్కరిద్దాం. ఎందుకంటే తల్లిదండ్రులు సంతోషంగా ఉంటే అదే దైవానుగ్రహం... వారి ఆశీస్సులే జీవితానికి నిజమైన ప్రసాదం. తల్లిదండ్రులు జీవించి ఉన్నప్పుడే వారి సేవ చేయండి... వారు లేని తర్వాత చేసే పూజల కంటే, వారు ఉన్నప్పుడు చూపిన ప్రేమే జీవితంలో అత్యంత గొప్ప పుణ్యం.

## రైతులందరికీ రుణమాఫీ చేయాల్సిందే

**– సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి. జగదీష్ ఆరోపణ**



**కళ్యాణదుర్గం ఆగస్టు 4 మనం న్యూస్ :** ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావం, అనిశ్చిత వాతావరణంతో రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారని, ఇలాంటి పరిస్థితుల్లో రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం పనిచేస్తున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కామ్రేడ్ డి. జగదీష్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా పూర్తిస్థాయి రుణమాఫీ ప్రకటించాలని, పంట నష్టాలకు తక్షణ పరిహారం చెల్లించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. "మార్పు రావాలి -- మార్పు అనివార్యం" అనే నినాదంతో దేశవ్యాప్తంగా సిపిఐ చేపడుతున్న ఆందోళనల్లో భాగంగా మంగళవారం కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని ఐదు మండలాల సమగ్ర అభివృద్ధి కోసం రెండు రోజుల బైక్ జాతను ఆయన ప్రారంభించారు. సుమారు 60 గ్రామాల మీదుగా ఈ జాత కొనసాగనుందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ తెలిపారు. ప్రారంభ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జునతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం అవినీతి, అక్రమాలకు కేంద్రబిందువుగా మారిందని ఆరోపించారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, రూపాయి విలువ పతనం వంటి అంశాలపై ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రజల సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలను కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తోందని, సామాన్య ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. 114 చెరువులకు నీళ్లు అందించే హంద్రీ--నీవా పథకాన్ని పూర్తి చేయాలని, రైతు ఆత్మహత్యలు నివారించేందుకు వెంటనే రుణమాఫీ ప్రకటించాలని కోరారు. నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు సంబంధించిన రూ.90 కోట్ల పరిహారాన్ని రైతులకు ఇప్పటికీ చెల్లించలేదని విమర్శించారు. తిమ్మసముద్రం ఏపీఐఐసీ భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని, నియోజకవర్గ రహదారులను అభివృద్ధి చేయాలని, లక్ష ఎకరాలకు సాగునీరు అందించే మెగా కమ్యూనిటీ డ్రిప్ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నరసింహులు, ఓంకార్, ఆంజనేయులు, నాగరాజు నాయక్, తిమ్మరాయుడు, మహదేవ్ , గోపాల్, మహిళా సంఘం నాయకురాళ్ళు, విద్యార్థి , యువజన నాయకులు, వైసీపీ నాయకులు సుధీర్ చంద్రశేఖర్ రెడ్డి, గొల్ల సూరి, హనుమంత రాయుడు, సిపిఎం నాయకులు అచ్యుత్, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు, రైతులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముర్రు పాలు బిడ్డకు అమృతం

**నార్పల ఆగస్టు 4 మనం న్యూస్:** మండల కేంద్రంలోని తిక్క స్వామి వీధి లోని అంగన్వాడీ కేంద్రం 2 నందు మంగళవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. బిడ్డకు ముర్రు పాలు అమృతంతో సమానమని తల్లి పాల ప్రాధాన్యతను చిన్నారుల తనులకు వివరించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ నారాయణమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం సేవలను గర్భవతులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కార్యకర్త స్వప్న, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.



## డీఎస్సీపై వైసీపీ టౌన్ హాల్ సమావేశం




**కళ్యాణదుర్గం టౌన్ ఆగస్టు 04 మనం న్యూస్ :** కళ్యాణదుర్గంలో మాజీ ఎంపీ డా. తలారి రంగయ్య , ఉమామహేశ్వర నాయుడు విమర్శలు కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త డా. తలారి రంగయ్య ఆధ్వర్యంలో మంగళవారం డీఎస్సీ అంశంపై టౌన్ హాల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. తలారి రంగయ్య మాట్లాడుతూ, ఉమామహేశ్వర్ నాయుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ శాఖలోనూ పాలన సక్రమంగా సాగడం లేదని విమర్శించారు. డీఎస్సీ నియామకాల్లో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ, దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ మెరిట్ జాబితాను ప్రభుత్వం విడుదల చేయాలని, నియామకాలపై వస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పాలని కోరారు. డీఎస్సీ నియామకాలలో జరిగినట్లు తాము ఆరోపిస్తున్న అక్రమాలపై సీబీఐతో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ అంశంపై వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఆగస్టు 6, 7, 8, 9 తేదీల్లో రిలే నిరాహార దీక్షలు, 10వ తేదీన భారీ ర్యాలీ నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రస్తుతం పార్టీకి అనుకూలంగా ప్రధాన మీడియా సంస్థలు లేని నేపథ్యంలో సోషల్ మీడియానే పార్టీకి ప్రధాన ఆయుధమని పేర్కొంటూ, ప్రతి కార్యకర్త ప్రజా సమస్యలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అలాగే రాయలసీమ అభివృద్ధి విషయంలో ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలకు, వాస్తవ పరిస్థితులకు తేడా ఉందని ఆయన ఆరోపించారు. అనంతపురం జిల్లాకు తగిన నిధులు కేటాయించలేదని, ఉపాధి అవకాశాల లేమితో యువత వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు.

## దేశ సమైక్యత సమగ్ర అభివృద్ధి సాధనే లక్ష్యం

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఆగస్టు 6 నుండి 15 వరకు ప్రచార పాదయాత్రలు
- సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ గోడపత్రాల విడుదల
- సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్



**కదిరి రూరల్ ఆగస్టు 4 మనం న్యూస్:** కదిరి పట్టణంలోని సిపిఐ కార్యాలయం నందు మంగళవారం నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం వేమయ్య యాదవ్ హాజరయ్యారు. ఈ సమావేశంలో నాయకులు సెప్టెంబర్ 1 చలో ఢిల్లీ గోడపత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల వాగ్దానాలకు తిలోదకాలు ఇచ్చి ప్రజలు, ప్రజా సమస్యలు పూర్తిగా పక్కకు నెట్టి కుల మతాల మధ్య వైశ్యమ్య రాజకీయాలు చేస్తూ స్వతంత్ర రాజ్యాంగబద్ధ సంస్థలను శాసిస్తూ, ఫెడరల్ స్ఫూర్తికి భిన్నంగా నిరంకుశ పాలన సాగిస్తున్న బిజెపి విధానాలను నిరసిస్తూ ఆగస్టు 6 నుండి 15 వరకు ప్రచార జాతాలు, పాదయాత్రలు, సెప్టెంబర్ 1 న ఛలో ఢిల్లీని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నాం ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టెందుకు , దేశ సమగ్రత సమైక్యత కోసం ఆగస్టు 6 నుండి 15 వరకు ప్రచార, పాదయాత్రలు, సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ కార్యక్రమం ద్వారా నిరంకుశ ప్రభుత్వ మెడలు వంచి దేశం కోసం జాతిని ఏకం చేసే కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ డివిజన్ కార్యదర్శి నళ్ళజోడు పవన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కదిరిప్ప, ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి మధు నాయక్, సిపిఐ టౌన్ కార్యదర్శి లియాకత్ ఆలీ, డివిజన్ సహాయ కార్యదర్శి హాసన్, డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి అంజన్ బాబు,మండల కార్యదర్శులు ఈశ్వరయ్య, శ్రీరాముల నాయుడు, రైతు సంఘం నాయకులు చౌడప్ప, టౌన్ సహాయ కార్యదర్శి మనోహర్ బి కే ఎం యు జిల్లా నాయకులు రమణ,ఎల్ వి రమణ నాయకులు రవి, రెడ్డప్ప, హనుమంత్ రెడ్డి, ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు ముద్దు డబ్బా పాలు వద్దు



**ఓడి చెరువు ఆగస్టు 04,మనం న్యూస్ :** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండల పరిధిలోని పగడాలవారి పల్లి అంగన్వాడి కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్వై జర్ విజయ కుమారి ఆధ్వర్యంలో తల్లి పాలవారోత్సవాలు నిర్వహించారు. ఎఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు ముద్దు డబ్బా పాలు వద్దని నినాదాలు చేయించారు. 0 నుంచి 6 వరకు తల్లిపాలన ఇవ్వాలని, పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రిపాలు తాపాలని, ముర్రపాలు బిడ్డకు మొదటి టీకా అని, తల్లి పాలలో సంపూర్ణ పోషణాలు ఉంటాయని, తల్లిపాలు అమృతంతో సమానమని, అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రపాలు తాపడం వలన రోగ్ నిరోధక శక్తి పెరిగి రోగాలు రాకుండా ఉంటాయనీ, తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం వలన తల్లికి బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు షమీం, పార్వతి, స్వర్ణ, సునంద, వెంకట నరసమ్మ, ప్రమీల, మంజుల, సుకన్య, వై.శ్యామల, ఎస్ శ్యామల, పి సుకన్య, ఆయా చిన్ననాగమ్మ గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షల ఒత్తిడిని పారద్రోలే సహజమైన మంత్రం... దీర్ఘ శ్వాస

## – ప్రతిరోజు గంటకు పైగా దీర్ఘంగా స్వాసించండి



**కదిరి,ఆగస్టు 04 మనంన్యూస్:** కదిరి పట్టణంలోని బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు. వెంకటాచలం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవగాహన సదస్సుకు ప్రముఖ పర్యావరణ వేత్త, రాజయోగి డాక్టర్ భాస్కర్ నాయుడు మంగళవారం హాజరయ్యారు ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడుతూ సహజమైన ఒత్తిడి నివారణ మంత్రం పరీక్షల సమయంలో విద్యార్థులు ఎదుర్కొనే భయం, ఆందోళనలను జయించడానికి "దీర్ఘ శ్వాస" (డీప్ బ్రీతింగ్ ) ఒక అద్భుతమైన, సహజమైన మంత్రమని డాక్టర్ భాస్కర్ నాయుడు స్పష్టం చేశారు.

**ఏకాగ్రత ౘ జ్ఞాపకశక్తి పెరుగుదల:** రోజూ క్రమం తప్పకుండా దీర్ఘ శ్వాస వ్యాయామాలు (ప్రాణాయామం/ధ్యానం) చేయడం వల్ల మెదడుకు ఆక్సిజన్ సరఫరా పెరిగి, మనస్సు ప్రశాంతంగా మారుతుందని, తద్వారా జ్ఞాపకశక్తి , ఏకాగ్రత రెట్టింపు అవుతాయని ఆయన వివరించారు.

**పరీక్షల సమయ ప్రాముఖ్యత:** పరీక్షల హాలులోకి వెళ్లేముందు లేదా ప్రశ్నపత్రం చూసి కంగారు పడే సమయంలో కొన్ని సెకన్ల పాటు దీర్ఘ శ్వాస తీసుకోవడం వల్ల భయం తక్షణమే తొలగిపోయి, తెలిసిన సమాధానాలను స్పష్టంగా రాయగలుగుతారని విద్యార్థినులకు ప్రాక్టికల్ అవగాహన కల్పించారు.

**ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం:** పరీక్షల సమయంలో విద్యార్థులు తగినంత నిద్ర, సమతులాహారం తీసుకోవడంతో పాటు పర్యావరణ స్పృహ కలిగి ఉండాలని, మానసిక ప్రశాంతతతో పరీక్షలను ఒక పండుగలా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. అందుకు సిద్ధం కావాలంటే ప్రతిరోజు గంటకు పైగా దీర్ఘ శాసల కోసం కేటాయించాలని పిలుపునిచ్చారు. ఈ అవగాహన సదస్సు ద్వారా కదిరి బాలికల పాఠశాల విద్యార్థినులకు పరీక్షలపై ఉన్న భయం తొలగిపోయి, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయడానికి కావాల్సిన మానసిక ధైర్యం సిద్ధించిందని పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థినులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కల్చర్ అండ్ నేచర్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ సభ్యులు షేక్షావలి ఆల్టఫ్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులంలో నీటి కష్టాలు...

**– 240 మంది విద్యార్థులు అవస్థలు**
**-పిల్లలు సంఖ్య ఎక్కువగా.. నీటి సమస్య తక్కువ**
**-అరకొర నీటితో వినియోగం ఇక్కట్లు వర్ణణీతం**
**-భద్రకుంటపై ఆధారపడుతున్న విద్యార్థులు**



**కుందుర్పి , ఆగస్టు 4 మనం న్యూస్ :** కుందుర్పిలో వెలసిన మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల విద్యాలయంలో నీటికష్టాలు నెలకొంది. ఈక్రమంలోనే 240 మంది విద్యార్థులు నీటీ కోసం నిత్యకృత్యంగా అవస్థలు పడుతున్నారు. దింతో విద్యార్థుల సంఖ్య అధికం ఎక్కువ కాగా నీటి సమస్య తగ్గుముఖం కొరత ఏర్పడిందదని విద్యార్థుల ఆందోళన చెందుతున్నారు. నీటి సమస్య అర కొరకతో నిత్యకృతంగా విద్యార్థులు కాల కృత్యాలు తీర్చుకోవడానికి గ్రామంలో వెలసిన చేతి హ్యాండు బోర్లను వద్దకు పరుగులు తేసేలా ఆశ్రయించి వీరు అవసరమును తీర్చుకుంటున్నారని విద్యార్థుల ఆవేదన చెందారు. మరి కొంతమంది విద్యార్థులు బహిర్భూమికి కోసం భద్ర కుంటను సందర్భించి వీరి అవసరము వినియోగించు కుంటున్నారు. ఈ ఘటన అనునిత్యం విలేకరుల కంటికి దర్శనమిస్తున్నాయి. విద్యార్థులు మరుగుదొడ్డి వినియోగాన్ని భద్ర కుంటను ఆశ్రయించుచగా ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఈ కుంటలో గతంలో పాఠశాల విద్యార్థులు బహిర్భూమికి వెళ్ళి కుంటలో కాలుజారి పడి ఇద్దరు మృతి చెందిన విషయం విధితమే. నిత్యం విద్యా కుసుమలకు త్రాగునీరు స్నానాలు ఆచరించడం కాలు కృత్యాలను తీర్చుకోవడానికి మరుగుదొడ్ల వినియోగంకు విద్యార్థుల భోజనం, టిఫిన్ సౌకర్యాలు తయారీకి నీరు తప్పనిసరిగా చాలా అవసరం ఉంది. అసలే భూగర్భ జలాలు అడుగంటి పోవడం, వర్షం జాడ పడక పోవడం, విద్యాలయంలో బోరు వేసిన నీరు జాడ కానరాక పోవడం, పంచాయతీ నీరు అరకొరగా రావడంతో నీటి కొరత పట్టి పీడిస్తుందని తెలుస్తుంది. పాఠశాల వసతి సౌకర్యం విద్యాలయంలో రెండు కలిసి ఒకే చోటు ఉండటంతో విద్యార్థులకు తాగునీరు దాహార్తిని అధికారులు తీర్చాల్సి ఉంది. ప్రస్తుతం రెండు రోజులకు ఒకసారి విద్యార్థులకు ఒక వాటర్ ట్యాంక్ ద్వారా నీటి సరఫరాను చేరవేస్తున్నట్టు తెలుస్తుంది. ఈ అరకొర నీరును విద్యార్థులకు అధికంగా ఉన్నందున ఏ మూలకు సరిపడడం లేదని విద్యార్థుల్లో సిబ్బందిలో వాదనలు వినిపిస్తున్నాయి. నీటి సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని విద్యార్థులు సిబ్బందిని డిమాండ్ చేశారు. ఏది ఏమైనా మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల గురుకుల విద్యాలయం శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కారం ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ అశ్రత్ వలి మనం సీనియర్ జర్నలిస్ట్ వీటి సమస్య పైన వివరణ కోరగా. వీటి సమస్య కొరత ఉన్నమాట వాస్తవమని, వీటి సమస్య నివారణ చర్యలు తీసుకోవాలని పై అధికారులకు నివేదిక చేరవేర్చమని ఆయన తెలిపారు.

# మద్యం తాగి వాహనాలు నడిపిన ముగ్గురికి కోర్టు జరిమానా



**హిందూపురం రూరల్ (మనం న్యూస్) ఆగస్ట్ 4:** జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాలు, అడిషనల్ ఏఎస్పీ కేవీ మహేష్ పర్యవేక్షణలో హిందూపురం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ముగ్గురిని గుర్తించి కేసులు నమోదు చేశారు.అనంతరం నిందితులను హిందూపురం స్పెషల్ జ్యుడీషియల్ రెండవ ధనవు మేజిస్ట్రేట్ న్యాయస్థానంలో హాజరుపరచగా విచారణ అనంతరం ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు వెల్లడించింది.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణాంతక రోడ్డు ప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉందని ఎస్సై మునీర్ అహ్మద్ హెచ్చరించారు.డ్రంక్ అండ్ డ్రైవ్, బహిరంగ ప్రదేశాల్లో న్యూసెన్స్, ప్రజా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని తెలిపారు.నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.మద్యం సేవించిన తర్వాత వాహనాలు నడపవద్దని, రోడ్డు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించి తమతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని ప్రజలకు పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి

**– కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**కదిరి రూరల్ ఆగస్టు 4 మనం న్యూస్:** ఢిల్లీ జంతర్ మంతర్‌లో శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు విచక్షణ రహితంగా జరిపిన పేలెట్స్ బుల్లెట్స్ తో కాల్పులకు లాఠీచార్జ్ లకు బాధ్యత వహిస్తూ కేంద్రం హోం శాఖ మంత్రి అమిత్ షా రా జీనామా చేయాల నీ శ్రీ సత్య సాయి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కె ఖద బకష్, ఆశ్రఫ్ లు డిమాండ్ చేశారు. పీసీసీ అధ్యక్షురాలు షర్మిలమ్మ , పిసిసి రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పవన్ తేజ్ నాయుడు ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్ గంట గోపి ఆదేశాల మేరకు మంగళవారం కదిరిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ నందు అమిత్ షా దిష్టిబొమ్మను తగలబెట్టి నాయకులు కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి పిఎస్ అహ్మద్ హుస్సేన్ రాష్ట్ర మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇందాదుల ఖాన్ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు బాబా ఫక్రుద్దీన్. శౌకత్ అలీ ఖాన్ శ్రీ సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షుడు. సుహేల్. ఇస్మాయిల్. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పరిగిలో ముసాయిదా ఓటరు జాబితాల ప్రదర్శన

**– ప్రత్యేక సమగ్ర సవరణను పారదర్శకంగా నిర్వహించాలి – తహసీల్దార్ హసీనా సుల్తానా**



**పరిగి (మనం న్యూస్) ఆగస్టు 4:** శ్రీ సత్యసాయి జిల్లా, పరిగి మండలంలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని పరిగి తహసీల్దార్ హసీనా సుల్తానా సూచించారు. మంగళవారం సహాయ ఓటరు నమోదు అధికారి (ఏఈఆర్ఓ) మరియు తహసీల్దార్ హసీనా సుల్తానా మండలంలోని అన్ని బూత్ స్థాయి అధికారులకు (బీఎల్ఓలు) ముసాయిదా ఓటరు జాబితాలను పంపిణీ చేశారు. అనంతరం సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో ముసాయిదా ఓటరు జాబితాలను ప్రజల పరిశీలనార్థం ప్రదర్శించారు. అదేవిధంగా, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా వివిధ కారణాలతో తొలగించబడిన ఓటర్ల జాబితాను తహసీల్దార్ కార్యాలయంలో ప్రజల పరిశీలన కోసం అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఇంటింటి ధృవీకరణ (హౌస్–టూ – హౌస్ వెరిఫికేషన్) కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. 18 సంవత్సరాలు పూర్తి చేసిన అర్హులైన యువతను గుర్తించి, ఫారం–6 ద్వారా ఓటరు జాబితాలో నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే గైర్హాజరైన, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన, మరణించిన ఓటర్లకు సంబంధించిన ఏ ఎస్ డి (ఆబ్సెంట్, షిఫ్టెడ్ ౘ డెడ్) జాబితాను బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏలు) సమక్షంలో సంబంధిత గ్రామ/వార్డు సచివాలయాల్లో తప్పనిసరిగా ప్రదర్శించాలని పేర్కొన్నారు. ముసాయిదా ఓటరు జాబితాలోని ప్రతి ఓటరును వ్యక్తిగతంగా సంప్రదించి వారి వివరాలను ధృవీకరించాలని సూచించారు. ఫారం–6, ఫారం–7, ఫారం–8 దరఖాస్తులతో పాటు తప్పనిసరిగా డిక్లరేషన్ జత చేయాలని, డిక్లరేషన్ లేకుండా ఎలాంటి దరఖాస్తులను స్వీకరించరాదని స్పష్టం చేశారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఖచ్చితత్వం, పారదర్శకతతో పాటు నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని బీఎల్వోలకు ఆదేశించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ప్రజలకు ఉపయోగకరంగా, విశ్వసనీయంగా నిర్వహించేందుకు ప్రతి బూత్ స్థాయి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని తహసీల్దార్ హసీనా సుల్తానా పిలుపునిచ్చారు.



# రైతులకు శుభవార్త.. 6, 7 తేదీల్లో నూతన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ



**గాండ్లపెంట ఆగష్టు 4 మనం న్యూస్:** మండల పరిధిలోని అర్హులైన రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆగస్టు 6, 7 తేదీల్లో గ్రామాల వారీగా నిర్వహిస్తున్నట్లు మండల తహసీల్దార్ కె. నరసింహులు మంగళవారం తెలిపారు. ప్రభుత్వం రైతుల భూ హక్కులను మరింత బలోపేతం చేయడం, భూ రికార్డులను పారదర్శకంగా నిర్వహించడం, రెవెన్యూ సేవలను సులభతరం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తప్పనిసరిగా తమ పాసు పుస్తకాలను స్వీకరించుకోవాలని ఆయన కోరారు. ఆగస్టు 6వ తేదీ ఉదయం 10 గంటలకు వేపరాల గ్రామంలో, ఆగస్టు 7వ తేదీ ఉదయం 10 గంటలకు సోమయాజులపల్లి గ్రామంలో నూతన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం ప్రారంభం కానుందని తెలిపారు. ఆయా గ్రామాలకు చెందిన అర్హులైన రైతులు నిర్ణీత సమయానికి హాజరై తమ పట్టాదారు పాసు పుస్తకాలను స్వీకరించుకోవాలని సూచించారు. పాసు పుస్తకాల్లో నమోదు చేసిన భూ వివరాలను రైతులు జాగ్రత్తగా పరిశీలించాలని, పేర్లు, సర్వే నంబర్లు, విస్తీర్ణం తదితర వివరాల్లో ఏవైనా లోపాలు కనిపిస్తే వెంటనే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలని తహసీల్దార్ సూచించారు. భూ రికార్డులు సక్రమంగా ఉంటే ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పంట రుణాలు, ఇతర రెవెన్యూ సేవలను పొందడంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఆయన తెలిపారు. రైతులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే కూటమి నాయకులు, సర్పంచ్‌లు, జడ్పీటీసీ, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు కార్యక్రమానికి హాజరై రైతులను ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమ కవరేజ్ కోసం పాత్రికేయ మిత్రులు కూడా తప్పనిసరిగా హాజరై సహకరించాలని మండల తహసీల్దార్ విజ్ఞప్తి చేశారు.

## వివాహ మహోత్సవానికి ఆహ్వానించిన చామలగొంది సర్పంచ్



కదిరి, ఆగస్టు04(మనంన్యూస్): కదిరి నియోజకవర్గం: కుమ్మరవాండ్లపల్లి నందు," డా. బత్తల హరిప్రసాద్ "వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఎస్ ఈ సీ రాయదుర్గం నియోజకవర్గ పరిశీలకులుని వారి స్వగృహంలో మంగళవారం కలిసిన చామలగొంది పంచాయతీ వైఎస్ఆర్సిపి గ్రామ ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసులు వాల్మీకి గారి కుమారుడు మేకల భాను ప్రకాష్ వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాండ్లపెంట మండల వైస్సార్సీపీ వైస్ కన్వీనర్ వై. వి.శంకర్ నాయుడు చామలగొంది పంచాయతీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి వాల్మీకి మేకల శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ నినో ప్రభావంపై రైతులకు శిక్షణ కార్యక్రమం

– మండల వ్యవసాయ అధికారి కార్యాలయం




**ఆమడగూరు ఆగస్టు 4 మనం న్యూస్ :** మండలం.వ్యవసాయ పరిశోధన స్థానం కదిరి సిబ్బంది ప్రధాన శాస్త్రవేత్త మరియు అధిపతి డాక్టర్ బి వి భాస్కర్ రెడ్డి గారు, ఎం శ్రీనివాస చారి గారు, డి అనిత, అమడగూరు వ్యవసాయ అధికారి వెంకట రమణాచారి, అమడగురు రైతు సేవ కేంద్రంలో ప్రస్తుత ఎల్ నినో పరిస్థితుల్లో రైతులు అనుసరించాల్సిన శాస్త్రీయ సాగు విధానాలు డ్రైలాండ్ టెక్నాలజీలు వర్షాభావ పరిస్థితులలో పంటల సాగు నిర్వాహణ పద్ధతులను రైతులకు వివరించారు.రైతుల పొలాల్లో వేరుశనగ పంటను పరిశీలించి అందులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు సూచనలు మరియు సలహాలు అందజేశారు. బెట్ట పరిస్థితులలో రసం పీల్చే పురుగుల ఉధృతి పెరుగుతుంది కాబట్టి వాటి నివారణ పై శ్రద్ధ వహించాలి అని సూచించారు. వేరుశనగ ప్రస్తుతం 40 రోజుల పంట రసం పీల్చే పురుగుల ఉధృత్తి ఎక్కువగా గమనించడం జరిగినది నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 17.8 స్లీపింగ్ 60 మిల్లీ మందును 200 లీటర్లు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. వేరుశనగలో సెనగ పచ్చ పురుగు ఉధృతి గమనించగా నివారణకు ఇండాక్సా కార్బ్ 200 మిల్లీలీటర్ లేదా ఫ్లూ బెండమైడ్ 40 మిల్లి మందును 200 లీ. నీటికి కలిపి ఎకరాకి పిచికారి చేసుకోవాలి.

రైతుల పొలాలను శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, శాఖ స్టాఫ్ పంటలను వీక్షించారు. ఆగస్ట్, సెప్టెంబర్ లో ఎల్ నినో ప్రభావం వల్ల వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేయడం అవసరం. దీనికి అనుసరించాల్సిన ముఖ్యమైన చర్యలు ఇవి. 1. తక్కువ వ్యవధిలో పండే మరియు బెట్టును తట్టుకొని పంట రకాలను ఎంపిక చేసుకోవాలి ఉదాహరణకు కొర్రలో గరుడా రకము 60 రోజుల్లో కోతకు వస్తుంది మరియు బెట్టను తట్టుకుంటుంది. 2. తక్కువ వర్ష భావ పరిస్థితుల్లో వేరుశనగ పంటకు ప్రత్యామ్నాయ పంటలుగా సజ్జా, కొర్ర ఉలవలు, పెసర వంటి పంటలను సాగు చేసుకోవచ్చు.3. ప్రస్తుతం వేరుశనగ పంటకు వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటుంది. ఈ పరిస్థితుల్లో పంటపై కరువు ప్రభావాన్ని తగ్గించి మొక్కల ఎదుగుదల మరియు దిగుబడిని మెరుగుపరచడానికి ఆకులపై ఒక శాతం ఖచీూ3 లేదా19-19-19 నీటిలో కరిగే ఎరువు 10 గ్రాములు ఒక లీటర్ నీటికి పోషక ద్రావణాలలో ఏదైనా ఒకదానిని పిచికారి చేయాలని వివరించారు. ఈ కార్యక్రమానిక అందరు అగ్రికల్చర్ అసిస్టెంట్ లు, రైతులు పాల్గొన్నారు.

## కొంగు బంగారం కుందుర్పమ్మ



**కుందుర్పి, ఆగస్టు 4 మనం న్యూస్ :** కొలిచే భక్తులకు కోరిన కోరికలను తీర్చే కొంగు బంగారంగా కల్పవల్లిగా వెరజల్లుతుందని కుందుర్పి గ్రామ దేవతగా శ్రీ కుందుర్పమ్మ దేవత మూర్తి అని అనడంలో ఎలాంటి సందేహం భక్తులు కు లేదు. మంగళవారం మండల కేంద్రమైన కుందుర్పి గ్రామంలో వెలిసిన ప్రజల ఆరాధన దైవంగా వెరిజల్లుతున్న గ్రామ దేవత శ్రీ కుందుర్పమ్మకు ఆలయంలో పూజారి ఆధ్వర్యంలో ఆదిశక్తి పరాశక్తి అమ్మవారికి విశేష పూజ కార్యక్రమాలును అర్చకుల మంత్రోచ్చరణ నడుమ ఘనంగా విశేష పూజలు చేపట్టారు. తొలత అమ్మవారికి పూలమాలలతో నిమ్మకాయల హారం,ను సుందరంగా అలంకరించారు. అమ్మవారికి ఆకు పూజ ,మహా మంగళారతి ,కుంకుమార్చన చేసారు. అమ్మవారిని తమను చల్లగా దీవించాలని వారు భక్తులు గ్రామస్తులు అనుగ్రహం పొందారు. అనంతరం తీర్థప్రసాదాలును భక్తులుకు స్వీకరించారు. ఈశ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## ప్రత్యేక సదరం క్యాంపు


**కూడేరు ఆగస్టు 4 మనంన్యూస్ :** ఏపీసీ ప్రత్యక చొరవ తోస్థానిక ఎంఈఓ పర్యవేక్షణలో కూడేరు మండలం లోని వివిధ రకలైన, ప్రభుత్వ పాఠశాల లో నమోదు కాబడిన 5-18 సం: వయస్సు గల దివ్యాంగా పిల్లలకు సదరం స్లాట్స్ రిజర్వు చేయబడును.జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి (అనంతపురము) నందు అసెస్మెంట్ నిర్వహించి అర్హత గలపిల్లలకు,సదరం సర్టిఫికెట్ ఇవ్వబడును. కావునమండలంలోని దివ్యాంగా పిల్లలు ఈ ప్రత్యేక క్యాంపు ను సద్వినియో గం చేసుకోవాలని కోరడమైంది.. ఇతర వివరాలు లకు కూడేరుస్థానిక,భవిత సెంటర్ జడ్పీ హైస్కూల్ ఆవరణంనందుపేర్లు ను నమోదు చేసుకోగలరు అని టీచర్ మస్తాన్వలి, విలేకరులకుతెలియజేశారు. పూర్తి సమాచారం కోసం ఈ నెంబర్లకుఫోన్చేయవలసిందిగా ఆయన ఈ సందర్భంగా మనవి చేశారు.9346468249, మస్తాన్ వలి, 9963682282, లక్ష్మీ నారాయణ, 9959517150, దీ.రమేష్ రెడ్డి,ప్రత్యేక ఉపాధ్యాయ బృందంకూడేరు.ఈ క్యాంపు కు ఎవరు అర్హులు ఇంత వరకు ఎక్కడ సదరం స్లాట్‌కి బుక్ చేయని వారు సదరం స్లాట్స్‌కి మూడు సార్లు హాజరు అయి సదరం పొందని వారు..మరి ఏ ఇతర కారణాలు వల్ల సదరం పొందని వారు ఈ ప్రత్యక క్యాంపుకి హాజరు కాగలరు. గమనిక:ఈ క్యాంపుకి ప్రభుత్వ పాఠశాలలో నమోదు కాబడిన పిల్లల్లకు మాత్రమే అని తెలియజేశారు..




# కూలడానికి సిద్ధంగా ఓ ప్రైవేటు భవనం ప్రహరీ గోడ

### –ప్రభుత్వాసుపత్రి మార్గంలో పొంచి ఉన్న ప్రమాదం





**హిందూపురం (మనం న్యూస్) ఆగస్టు 4 :** హిందూపురం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ సమీపంలోని అన్న క్యాంటీన్ ఎదురుగా ఉన్న ఓ ప్రైవేటు భవనానికి చెందిన ప్రహరీ గోడ శిథిలావస్థకు చేరుకోవడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గోడకు పలు చోట్ల భారీ పగుళ్లు ఏర్పడటంతో అది ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉందని ప్రజలు చెబుతున్నారు. ప్రమాదం సంభవించే లోపు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.ఈ ప్రహరీ గోడ ఉన్న మార్గం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి వెళ్లే ప్రధాన రహదారి కావడంతో ప్రతిరోజూ వందలాది మంది రోగులు, వారి కుటుంబ సభ్యులు, గర్భిణులు, వృద్ధులు, చిన్నారులు ఈ మార్గాన్ని వినియోగిస్తుంటారు. జిల్లాలోని ప్రధాన వైద్య కేంద్రాల్లో ఒకటైన ప్రభుత్వాసుపత్రికి అత్యవసర పరిస్థితుల్లో కూడా ప్రజలు ఇదే దారిలో చేరుతుంటారు.అదే ప్రాంతంలో ఔషధ తనిఖీ అధికారి కార్యాలయం, ప్రధానమంత్రి భారతీయ జనఔషధి కేంద్రం (మెడికల్ షాప్), అన్న క్యాంటీన్, వాహనాల పార్కింగ్ ఉండటంతో రోజంతా ప్రజల రాకపోకలు కొనసాగుతుంటాయి. అన్న క్యాంటీన్‌కు భోజనం కోసం వచ్చే నిరుపేదలు, దినసరి కూలీలు, మెడికల్ షాప్‌కు మందుల కోసం వచ్చే ప్రజలు కూడా ఇదే మార్గాన్ని ఉపయోగిస్తుండటంతో ప్రమాదం సంభవిస్తే తీవ్ర ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం ఈ ప్రహరీ గోడ చాలా కాలంగా శిథిలావస్థలోనే ఉందని ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా గోడ మరింత బలహీనపడిందని పలు చోట్ల పెద్ద ఎత్తున పగుళ్లు ఏర్పడటంతో ఎప్పుడు కూలిపోతుందోనన్న భయం నెలకొన్నట్లు తెలిపారు. ప్రమాదకర స్థితిలో ఉన్న ఈ గోడ వద్ద ఇప్పటివరకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం, రక్షణ కంచెలు వేయకపోవడం, ప్రమాద ప్రాంతాన్ని తాత్కాలికంగా మూసివేయకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటన జరగకముందే అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## సిపిఐ బైక్ జాత ప్రారంభం



**కుందుర్పి ఆగస్టు 4మనం న్యూస్ :** కుందుర్పి నుంచి కళ్యాణదుర్గం వరకు సిపిఐ బైకు ప్రచారజాతను పచ్చజెండా ను సిపిఐ నాయకులు క్లిష్ట ప్ప, ఈరన్న,బొమన్నలు ఊపి ప్రారంభించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ కౌన్సిల్ సభ్యులు, బికే, గోపాల్, మాజీ మండల సహాయ కార్యదర్శి,లు , రాందాస్, మలయనూరు ,కె,ఈరన్న, బొమ్మన్నలు బైకులులో ప్రధాన రహదారి గుండా వివిధ గ్రామాల పైన కళ్యాణ దుర్గం బైకుజాత చేరుకొంది. తొలత సిపిఐ నాయకులు కార్యకర్తలు సిపిఐ వర్ధిల్లాలి, కళ్యాణ దుర్గం నియోజకవర్గమును అభివృద్ధి చేయాలని అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. మంగళవారం మండల కేంద్ర మైన కుందుర్పిలో స్థానిక ఆలయము నుంచి జాతా ర్యాలీ బయలు దేరింది. ఈసందర్భంగా మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ. కళ్యాణదుర్గం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి పర్చాలని డిమాండ్ చేశారు. జిడిపల్లి రిజర్వాయర్ నుంచి సమాంతార కాలువ ద్వారా తాగు, సాగునీటి నీటిని నియోజకవర్గ పరిధిలోని 114చెరువులుకు నింపాలిని కోరారు. మండలాలులో అధ్వానంగా మారిన రోడ్లను అభివృద్ధి చేయాలని చెప్పారు, ఆగస్టు 4,న 5న నిర్వహించే సిపిఐ బైక్ జాతాను కార్యక్ర మంను ప్రజలు విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మహిళా సమాఖ్య అధ్యక్షులు, కవిత, రైతు సంఘం అధ్యక్షులు, నాగభూషణ,ఈరన్న, వ్యవసాయ కార్మిక సంఘం, అధ్యక్షులు, బిస్లప్ప, ఆ శాఖ కార్యదర్శి, ప్రకాష్ పాల్గొన్నారు.

## రైతులకు అండగా నిలుస్తున్న పార్ట్‌నర్స్ ఇన్ ప్రాస్పెరిటీ




**శెట్టూరు ఆగస్టు 4 మనం న్యూస్:** మండల పరిధిలోని మంగళవారం చెర్లోపల్లి గ్రామపంచాయతీ నందు పార్ట్నర్స్ ఇన్ ప్రాస్పరిటి ఆధ్వర్యంలో రైతులకువర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో పార్ట్‌నర్స్ ఇన్ ప్రాస్పెరిటీ పంపుతో తమ అగ్రో ఫారెస్ట్రీ ప్రాజెక్టు కింద రైతు పొలాల్లో చేపట్టిన 20 లక్షలకు పైగా మొక్కల నాటకం అనంతరం, రీప్లాంటేషన్ కార్యక్రమాన్ని విస్తృతంగా కొనసాగిస్తోంది. మొక్కల మనుగడను పెంచడం, ఆరోగ్యకరమైన ఎదుగుదలను నిర్ధారించడం దీర్ఘకాలిక స్థిరత్వాన్ని సాధించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. సంస్థ ఫీల్డ్ బృందాలు గ్రామాలను సందర్శిస్తూ రైతులతో నేరుగా మాట్లాడి మొక్కల స్థితిని పరిశీలిస్తున్నాయి. ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలను నాటడంతో పాటు, శాస్త్రీయ పద్ధతుల్లో నాటకం, మొక్కల సంరక్షణ, తేమ పరిరక్షణ, నీటి నిర్వహణ , నిర్వహణ పద్ధతులపై రైతులకు శిక్షణ అందిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు వెర్మీ కంపోస్ట్, కరాన్ం, వీడర్లు, స్ప్రేడ్లు అందజేస్తూ మొక్కల ఆరోగ్యవంతమైన పెరుగుదలకు అవసరమైన మద్దతు కల్పిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా జీవవైవిధ్య పరిరక్షణ, నేల సారవంతత పెంపు, వాతావరణ మార్పులకు తట్టుకునే సామర్థ్యాన్ని బలోపేతం చేయడంతో పాటు, స్థానిక ఉపాధి అవకాశాల సృష్టికి కూడా దోహదపడుతోంది. రైతుల భాగస్వామ్యంతో ప్రతి మొక్కను విజయవంతంగా పెంచి పర్యావరణ పరిరక్షణతో పాటు స్థిరమైన జీవనోపాధిని అందించడం పట్ల పార్ట్‌నర్స్ ఇన్ ప్రాస్పెరిటీ తన నిబద్ధతను మరోసారి చాటుతోంది

## జేకె పల్లిలో తల్లిపాల వారోత్సవాలు



**అమడగూరు.ఆగస్టు.4 మనం న్యూస్ :** మండల పరిధిలోని జే కె పల్లి గ్రామంలో ప్రపంచవ్యాప్తంగా నిర్వహించబడిన తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా స్థానిక అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాదేవి ఆధ్వర్యంలో మినీ అంగన్వాడి కార్యకర్త జయంతి పాఠశాలలో గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు నెల ఒకటవ తేదీ నుండి 7వ తేదీ వరకు తల్లి పాలు వారోత్సవాలు నిర్వహిస్తున్నారని వీటిలో భాగంగా ప్రతి తల్లి పుట్టిన బిడ్డకు ముర్రిపాలు ఇవ్వాలని ఆరు నెలలు బిడ్డ వరకు ఎటువంటి పానీయాలు ఇవ్వకుండా కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని తల్లి కూడా బిడ్డ కోసం తగు జాగ్రత్తలు తీసుకోవాలని అలాంటి అప్పుడే బిడ్డకు రోగ నిరోధక శక్తి వస్తుందని బిడ్డకు ఎటువంటి సైడ్ వ్యాధులు రావని ఏ ఇతర వ్యాధులు తల్లికి బిడ్డకు దరి చేరవని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ కార్యకర్తలు విజయ భారతి నాగరత్న తులసి , చిన్నారులు తల్లులు బాలింతలు గర్భవతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు బత్తలపల్లిలో బీఎస్ఎన్ఎల్ మేళా

### సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ డీ.ఈ . గోపాల్ విజ్ఞప్తి

**బత్తలపల్లి, ఆగస్టు 4 మనంన్యూస్ :** బత్తలపల్లి మండల కేంద్రంలో నేడు (బుధవారం) సిమ్ కార్డ్, ఫైబర్ నెట్ మేళాతో పాటు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్టు బీఎస్ఎన్ఎల్ మార్కెటింగ్ డి.ఈ. గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. గత కొన్ని దశాబ్ధాలుగా ప్రజలకు అత్యంత నాణ్యమైన సేవలు అందిస్తున్న బీఎస్ఎన్ఎల్ తాజా పరిణామాలతో కొన్ని ఆఫర్లను ప్రజలకు ఇస్తున్నట్టు ఆయన చెప్పారు. ఇందులోముఖ్యమైన ఆఫర్ల వివరాలు ఇలా ఉన్నాయి. బీఎస్ఎన్ఎల్ ప్రీపెయిడ్ సిమ్ కేవలం రూ.51లకే ఇస్తున్నారు. దీనికి 28 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. ప్రతిరోజూ 2జీబీ డేటా, అపరిమిత ఉచిత కాల్స్ మరియు రోజుకు 100 ఎస్.ఎంఎస్ లు లభిస్తాయి. బీఎస్ఎన్ఎల్ ఫైబర్ నెట్ కు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇంటర్నెట్‌వేగం30ఎంబిపీఎస్‌నుంచి 500 ఎంబీపీఎస్ వరకు అందుబాటులో ఉంది. ప్లాన్ల ధరలు నెలకు రూ399 నుండి రూ2799 వరకు ఉన్నాయి. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా హై-స్పీడ్ ఇంటర్నెట్ కనెక్షన్లు ఇవ్వబడుతున్నాయి. ఇది ప్రజలకు మంచి అవకాశమని.. సద్వినియోగం చేసుకోవాలని డీఈ గోపాల్ కోరారు. వివరాలు, కొత్త కనెక్షన్ల కోసం స్థానిక బీఎస్ఎన్ఎల్ కార్యాలయాన్ని లేదా సమీపంలోని బీఎస్ఎన్ఎల్ కేంద్రాలను సంప్రదించాలనిసూచించారు.